## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِّنْ قَبْلِكَ فَصَبَرُوْا عَلٰى مَا كُذِّبُوْا وَاُوْذُوْا حَتّٰٓى اَتٰىهُمْ نَصْرُنَا ۚ وَلَا مُبَدِّلَ لِكَلِمٰتِ اللّٰهِ ۚ وَلَقَدْ جَآءَكَ مِنْ نَّبَاِى الْمُرْسَلِيْنَ (سورة الانعام:35)

**అనువాదం:** నిశ్చయముగా నీకంటే పూర్వము కూడ ప్రవక్తలు నిరాకరించబడిరి. వారు నిరాకరించబడినను, బాధించబడినను వారికి మా సహాయం అందునంత వరకు వారు సహనంను పాటించారు. అల్లాహ్ మాటలను మార్చువాడెవడు లేడు. నిశ్చయముగా నీ వద్దకు ప్రవక్తల వార్తల వచ్చి యున్నవి. **(అన్ఆమ్: 35).**


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّىْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **13**

వార్షిక చందా 575/-రూ॥

**31 మార్చి, 2022 క్రీ, శ. 27 షహబాన్ 1443 హి, ఖ. 31 అమాన్, 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِىْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## ఒకవేళ మన వద్ద ఎలాంటి ఆధారము లేకపోయినా కూడ మసీహ్ ఇప్పటి వరకు ఎందుకు అవతరించలేదని పిచ్చివారిగా ముసల్మానులు తిరుగుతూ అన్వేషించవలసింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

దేవుని ప్రియమైన దాసులలో చేరిపోండి. మృతుల వలే ఉండకండి. మృతిని నోటిలో ఒక వైపు ఏదేని పదార్థమును వేసినచో అది మరోవైపు నుండి బయటికి వస్తుంది. అదే విధముగా కోపంలో ఉన్నప్పుడు ఎంత మంచిదైనను లోనికి వెళ్ళదు. గుర్తుంచుకోవలసిన దేమనగా, దైవం పట్ల స్వీయ భక్తిభావాలు లేనంత వరకు ఆరాధనలు, దాన ధర్మాలు స్వీకరించబడవు. వాటిలో ఎలాంటి కల్తి, స్వప్రయోజనాలు, హానికరమైనవి ఏవియును ఉండకూడదు. ఆ ఉత్సాహం తనలో ఎందుకు అంతగా ఉన్నదనే విషయం కూడ తనకు తెలియకూడదు. ఇలాంటి అధికముగా జన్మించవలెను. కాని దైవానుగ్రహం లేకుండా ఏదియును కాదు.

త్రైత్రిక సిద్ధాంతం హద్దుమీరిపోయింది. సత్యవంతున్ని దూషించడం, అవమానించడంలో పరిదిలు దాటారు. ఈగలకు, తేనటీగకు ఇచ్చిన గౌరవాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇవ్వడం లేదు. తేనటీగకు కూడ మానవుడు భయపడు తాడు. చీమ వలన కూడ ప్రామాదముందని భావిస్తాడు. కాని హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించడానికి ఏ మాత్రం భయపడడం లేదు. పైగా కజ్జబూ బి ఆయాతీనా పరిదిలోకి చేరుతున్నారు. ఏ మేరకు దూషించగలరో ఆ మేరకు వారు దూషించారు. రాత్రింభవళ్ళు నోళ్ళు తెరిచి అరవసాగారు. ఇక దేవుడు వారిని నివారించు సమయం ఖచ్చితముగా ఆసన్నమైనది. ఇలాంటి సమయాలలో అతడు తప్పకుండా ఒక వ్యక్తిని అవతరింపజేస్తాడు. వలన్ తజిద లి సున్నతిల్లాహి తబ్దీలా అతడు అతని వైభవం, ప్రతాపం కోసం చాలా ఉద్రేకాన్ని కల్గియుండే వ్యక్తిని అవతరింపజేస్తాడు. ఆ వ్యక్తి యొక్క ఆత్మ శుద్ధికి అతడు తోడుగా నిలుస్తాడు. వాస్తవానికి చూసుకున్నచో దేవుడే స్వయముగా ఈ పనులను నెరవేర్చుతాడు. కాని ఒక సాంప్రదాయంను పూర్తి చేయడం కోసమే అతడు అవతరింపజేయడం జరుగుతుంది. ఇక ఆ సమయం ఆసన్నమైనది. మీ ధర్మాన్ని అతిశయోక్తికి గురి చేయకండి అని అల్లాహ్ తాలా క్రైస్తవులను ఉద్దేశించి పవిత్ర ఖుర్ఆన్‌లో హితబోధ చేశాడు. కాని వారు ఆ హితబోధను ఆచరించలేదు. గతంలో వారు జాల్లీన్‌గా (మార్గభ్రష్టులుగా) ఉండేవారు, నేడు ముజ్జిల్లీన్ (మార్గభ్రష్టులను చేయువారిగా) మారిపోయారు. దేవుని దైవ ప్రతులను పరిశీలించి చూసినచో తెలియునదేమనగా, పరిస్థితులు హద్దుమీరిపోయినప్పుడు ఆకాశంలో అందుకు తగిన ఏర్పాట్లు ప్రారంభించబడుతాయి. కావున ఆ ఏర్పాట్లు జరుగుచున్నాయి అనడానికి ఇదే ఒక పెద్ద సంకేతం. సత్య ప్రవక్త, సందేశహరులు, ధర్మాన్ని పునరుద్దరింపజేయువారు సమయానికి అనుకూలంగా అవతరించడవే వారి సత్యనిదర్శనం. తప్పకుండా సమయానికి అనుకూలంగానే అవతరిస్తుంటారు. ఇది ఆకాశంపై ఏర్పాట్లు చేసుకునే సమయం కాదని ప్రజలు ప్రమాణాలు చేసి చెప్పగలరా?. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దేవుడే అన్నింటిని చక్కదిద్దుతాడు. మేము మా జమాఅత్ సభ్యులందరు మా మా గదులలో కూర్చున్నా కూడ ఆ పని పూర్తి గావించబడుతుంది. దజ్జాల్ క్షీణించిపోతుంటాయి. తిల్‌కల్ అయ్యాము నుదావిలుహా బైనన్నాసి ( ఆలే ఇమ్రాన్:141) వాటి మహాత్యములే అవి క్షీణదశకు చేరుకున్నాయని తెల్పుచున్నాయి. వాటి ఎదుగుదలయే ఇక వారి పడిపోవుటను సూచిస్తుంది. వారి అసంఖ్యాకమే వారి వినశనానికి సంకేతముగా మారబోతుంది. హాం చల్లని గాలులు వీస్తున్నాయి. అల్లాహ్ కార్యములు నెమ్మది నెమ్మదిగా పూర్తి గావించబడుతాయి.

ఒకవేళ మన వద్ద ఎలాంటి ఆధారము లేకపోయినా కూడ మసీహ్ ఇప్పటి వరకు ఎందుకు అవతరించలేదని పిచ్చివారిగా ముసల్మానులు తిరుగుతూ అన్వేషించవలసింది. అతడు క్రైస్తవాన్ని తుదముట్టించుటకు అవతరించాడు. కావున తమ తగాదల పరిష్కారం కోసం అతనిని పిలువకుండ ఉండ వలసింది. క్రైస్తవాన్ని తుదముట్టించుటయే అతని కర్తవ్యం . నేటి కాలానికి అతని అవసరమే ఉన్నది. అందుకోసమే అతనికి మసీహ్ మౌవూద్ అని నామకరణం చేయబడింది. ఒకవేళ ముల్లాలకు మానవ జాతి ప్రయోజనాలు దృష్టియందున్నచో వారు ఎన్నడు ఇలా చేసేవారు కాదు. ఫత్వాలు జారి చేసి ఏమి సాధించామని వారు ఆలోచించుకోవలసింది. అది పూర్తి కావాలని దేవుడు తలచినప్పుడు అది పూర్తి కాకూడదని ఎవరైన అడ్డుకోగలడా?. మన శత్రువులు కూడ మనకు సేవకులు, పనివారు. వీరే తూర్పు, పడమరల వరకు మా విషయాలను చేరవేస్తారు. గోల్డేప్రాంతపు పీర్ నాకు వ్యతిరేకముగా ఒక పుస్తకాన్ని కూడ వ్రాయబోతున్నాడనే విషయం నాకు తెలిసింది. తద్వారా అతని శిష్యులలో ఎవరికైతే నా గురించి తెలియదో ఇక వారికి కూడ నా గురించి తెలుస్తుందని, నా రచనలను చదవాలనే ఆసక్తి వారిలో కల్గుతుందని నేను సంతోషించాను.(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 258-360, ప్రచురణ ఖాదియాన్ 2018)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

(1885) హజ్రత్ అనస్ రజి యల్లాహ్ అన్‌హు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్ ! నీవు మక్కా అనుగ్రహించిన విధముగా మదీనాలో కూడ రెట్టింపు శుభములను అనుగ్రహించుము.

(1886) హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని ప్రయాణం నుండి తిరిగి వస్తున్న క్రమంలో మదీనా గోడలు కనిపించగానే మదీనాపై గల ప్రేమవలన తమ ఒంటెను వేగంగా నడిపించేవారు, లేదా మరేదైన జంతువుపై స్వారి చేయుచున్నచో దానిని కూడ పరుగెత్తించెదరు.

(1887) హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: బనూ సల్మా వారు తమ ప్రాంతాన్ని వీడి మదీనాకు సమీపంలో జీవించాలని సంకల్పించుకోగా మదీనాకు ఒకవైపు ఖాళిగా ఉండడాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్ట పడ్డారు. ఆపై ఇలా అన్నారు. ఓ బనూ సల్మా! మీరు మీ అడుగులకు పుణ్యాన్ని కోరుకోవడం లేదా అని అడిగారు. ఫలితముగా వారు అక్కడే నివాసమున్నారు.

నోట్: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: ఉహద్ ప్రక్కన బనూ సల్మా, బనూ హారిసా అనే రెండు తెగలు ఉండేవి.వారి ప్రాంతాలు దియారే బనూ సల్మా, దియారే బనూ హారిసా అనే పేర్లతో ప్రాచుర్యాన్ని పోందాయి. బనూ సల్మా వారు నమాజ్‌లలో సులువుగా భాగస్వాములవడం కోసం మదీనాకు సమీపంలో ఉండాలని ఆలోచించుకున్నారు. కాని రక్షణ పరంగా వారు వారి ప్రాంతాలలోనే ఉండడాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడ్డారు. (బుఖారి).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రస్తుతం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో కొన్ని యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. బనూ ఖురైజ యుద్ధంను గూర్చి ప్రస్తావించెదను. బనూ ఖురైజా యుద్ధంలో పాల్గొన్న వారి పేర్లను వఖ్దీ పొందుపర్చారు. దాని ప్రకారం బనూ ఖురైజాలో బనూతైమీమ్ తెగకు చెందిన హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి, హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజిలు కూడ పాల్గొన్నారు.

ఆయిషా బిన్తె సఅద్ రజిను తన తండ్రిని ఆధారం చేసుకొని ఈవిధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు. ఓ సఅద్! ముందుకు వెళ్ళుము. వారిపై బాణాలు వేయుము. ఫలితముగా నా బాణాలు వారి గుండెలో గ్రుచ్చుకునే అంత సమీపానికి నేను వెళ్ళాను. అప్పటికి నా వద్ద 50 కంటే ఎక్కువ బాణాలున్నాయి. కొన్ని క్షణాలలోనే బాణాలు సంధించాను. నా బాణాల గోళ్ళబామల వలే వేగంగా గుంపులు గుంపులుగా వెళ్ళాయి. ఫలితముగా శత్రువులు దాక్కున్నారు.

హజ్రత్ అబూబకర్ రజి తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మనం కేవలం ఉమ్రా కోసమే వచ్చాము గాని ఎవరితో యుద్ధం చేయడానికి కాదు. కావున మనం మన గమ్యస్థానానికి వెళ్ళడమే ఉత్తమం. ఒకవేళ ఎవరైన మనలను బైతుల్లాహ్ ప్రదక్షణల నుండి అడ్డుకోవడానికి ప్రయత్నించినచో మనం వారితో యుద్ధం చేద్దాం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖురైష్‌లు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. నిబంధనలు అంగీకరించబడ్డాయి. ఆ సమయంలోనే సుహైల్ బిన్ అమర్ కుమారుడైన హజ్రత్ అబూ జందల్ ఇనుప గలుసుతో బంధించబడి అక్కడికి వచ్చాడు. మక్కా నుండి రాయబారిగా వచ్చిన ఉర్వా అతనిని తిరిగి అప్పగించాలని కోరాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారిని ఖురైష్‌లకు అప్పగించారు.

నజద్ ప్రాంతానికి చెందిన బనూ కిలాబ్ అనే తెగవారు ముసల్మానులకు వ్యతిరేకముగా వ్యవహరించసాగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను వారిని శిక్షించడం కోసం నజద్ ప్రాంతానికి పంపించారు. ఈ యుద్ధం హిజ్రి 7వ సంవత్సరం, షఅబాన్ మాసంలో జరిగింది. హజ్రత్ సల్మా బిన్ అకూఉ రజితో ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను పంపారు. వారిని మాపై అమీర్‌గా నియమించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి బయలు దేరడానికి ముందు ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నీవు మక్కా వారి వినికిడిని దూరం చేయమని, వారి గుడాచారులను అంధులుగా మార్చమని, వారు మమ్ములను చూడకూడదు, వారి వరకు మా ప్రయాణ విషయం చేరకుండ ఉండాలని దుఆ చేస్తున్నాను. ఆ తరువాత హుజూర్ (స) బయలు దేరినారు. నిజానికి మదీనాలో వందలాది మంది దాంభికులు ఉన్నారు. అయినా కూడ 10వేల మందితో కూడిన సైన్యం భయలు దేరుతున్నా కూడ ఈ సమాచారం మక్కా వారి వరకు చేరలేదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 ఫిబ్రవరి 2022, (04 తబ్లీఘ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ప్రస్తుతం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో కొన్ని యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. బనూ ఖురైజ యుద్ధంను గూర్చి ప్రస్తావించెదను. బనూ ఖురైజా యుద్ధంలో పాల్గొన్న వారి పేర్లను వఖ్దీ పొందుపర్చారు. దాని ప్రకారం బనూ ఖురైజాలో బనూతైమీమ్ తెగకు చెందిన హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి, హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజిలు కూడ పాల్గొన్నారు.

(కితాబుల్ మఘాజి లిల్‌వఖ్దీ, సంపుటి 2, పుట 4 బనీ ఖురైజా యుద్ధం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013)

అబ్దుర్రహ్మాన్ బిన్ ఘనమ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజా యుద్ధానికి బయలు దేరినప్పుడు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజిలు హుజూర్ (స) సన్నిధిలో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) ! ఒకవేళ మీరు ప్రాపంచికత దృష్ట్యా విలువైన వస్త్రాలను ధరించినచో ఇస్లాంను స్వీరించాలనే ఆకాంక్ష ప్రజలలో ఎక్కువగా కల్గుతుంది. అందుకు హుజూర్ (స) హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి అందించిన విలువైన వస్త్రాలను ధరించారు. అన్యారాధులు కూడ హుజూర్ స ఆందమైన వస్త్రాలను ధరిస్తారని తెలియజేయుటకు హుజూర్ (స) ఆ దుస్తువులను ధరించారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక విషయంలో మీరు ఇరువురు ఒక నిర్ణయానికి వచ్చినచో దానిని భిన్నముగా నేను నడుచుకోను. నా అల్లాహ్ నా కోసం మీ ఇరువురిని దేవదూతలలో జిబ్రాయీల్ మరియు మీకాయిల్‌ల వలే పోల్చినాడు. ఇక ఇబ్నే ఖత్తాబ్ విషయానికి వచ్చినచో దేవదూతలలో జిబ్రాయిల్‌తో పోల్చబడెను. అల్లాహ్‌తాలా ప్రతి సమాజాన్ని జిబ్రాయీల్ ద్వారా నాశనం చేయించాడు. ప్రవక్తలలో వారి పోలిక హజ్రత్ నూహ్ (అ)ను పోలి ఉండును. వారు (అ) ఇలా అన్నారు: రబ్బి లా తజర్ అలల్ అర్జి మినల్ కాఫిరీన దయ్యారా (నూహ్:27) అనగా ఓ నా అల్లాహ్! అవిశ్వాసులు ఈ భూమండలంపై నివసించకుండా చూడుము. అదే విధముగా అబుల్ ఖుహాఫా దేవదూతలలో మీకాయిల్‌తో పోల్చబడెను. అనగా హజ్రత్ అబూబకర్ రజి ఉదాహరణ. ఈ భూమండలంపై ఉన్న వారందరి కోసం వారు క్షమాపణలు యాచించేవారు. ప్రవక్తల పరంగా చూసినచో వారు రజి హజ్రత్ ఇబ్రాహీం (అ)తో పోల్చబడ్డారు. వారు (అ) ఇలా దుఆ చేశారు. ఫమన్ తబిఅని ఫ ఇన్నహు మిన్ని వ మన్ అసాని ఫ ఇన్నక ఘఫూరుర్రహీం (ఇబ్రాహీం:37) అనగా ఎవరైతే నన్ను అనుసరిస్తారో వారు నిశ్చయముగా నాకు చెందినవారు. ఎవరైతే నన్ను తిరస్కరిస్తారో నిశ్చయముగా నీవు వారిని క్షమించువాడవు, కరుణించువాడవు. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు: కావున ఒకవేళ మీరు ఇరువురు ఏదేని విషయంలో ఏకాభిప్రాయాన్ని కల్గియున్నచో అట్టి అభిప్రాయానికి భిన్నముగా నేను నడుచుకోను. కాని మీ ఇరువురి స్థితులు ఏదేని అభిప్రాయంలో జిబ్రాయీల్, మీకాయిల్, నూహ్, ఇబ్రాహీం అలైహిస్సలాముల విధాలుగా ఉంటాయి.

(కంజూలే ఆమాల్, సంపుటి 7, పుట 10, కితాబుల్ ఫజాయిల్, ఫజాయిలుస్సహాబ, కథనం 36132, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజా వారిని ముట్టడి చేసిన విషయాన్ని గూర్చిన ఒక కథనము ఈ విధముగా గలదు. ఆయిషా బిన్తె సఅద్ రజిను తన తండ్రిని ఆధారం చేసుకొని ఈవిధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు. ఓ సఅద్! ముందుకు వెళ్ళుము. వారిపై బాణాలు వేయుము. ఫలితముగా నా బాణాలు వారి గుండెలో గ్రుచ్చుకునే అంత సమీపానికి నేను వెళ్ళాను. అప్పటికి నా వద్ద 50 కంటే ఎక్కువ బాణాలున్నాయి. కొన్ని క్షణాలలోనే బాణాలు సంధించాను. నా బాణాల గోళ్ళబామల వలే వేగంగా గుంపులు గుంపులుగా వెళ్ళాయి. ఫలితముగా శత్రువులు దాక్కున్నారు. వారిలో ఎవరు కూడ బయటికి త్రొంగి చూడలేక పోయారు. బాణాలు ఎక్కడ అయిపోతాయో అని నేను భయపడ్డాను. మాలో కొందరు బాణాలు వేసేవారు. మరి కొందరు బాణాలు దాచిపెట్టేవారు.

హజ్రత్ కాఅబ్ బిన్ అమర్ వమాజిని రజి కూడ బాణాలు వేసిన వారిలో

ఒకరు. వారు ఇలా తెలిపారు. నా బాణాల పొదలో ఉన్న బాణాలన్నింటిని నేను ఆ రోజు వేసాను. చీకటి పడిన తరువాతనే మేము బాణాలు వేయడం నిలిపివేశాము. వారు ఇలా తెలిపారు: మేము బాణాలు వేశాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలను ధరించి తమ గుర్రంపై యుద్ధానికి సిద్ధముగా ఉన్నారు. ఆశ్వధళం కూడ హుజూర్ (స) చుట్టు ప్రక్కలే ఉన్నది. హుజూర్ (స) ఆదేశాల మేరకు మేము మామా స్థావరాలకు తిరిగి వచ్చాము. మొత్తానికి మేము రాత్రిని గాడిపాము. ఆ రోజు హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ రజి పంపించిన ఖర్జూర ఫలములే మా భోజనం. వారు చాలా అధికముగానే ఖర్జూర ఫలములను పంపించారు. ఆ రాత్రి మేము ఆ ఖర్జూర ఫలములనే భుజించాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి ను చూడగా వారు కూడ ఖర్జూర ఫలములనే భుజిస్తున్నారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర ఫలములు ఎంతమంచి అహారమో అని కొనియాడారు.

(కితాబుల్ ముఘాజి లిల్ వఖ్దీ, సంపుటి 2, పుట 6, ఘజ్వా బనూ ఖురైజా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2013)

హజ్రత్ సాఅద్ బిన్ ముఆజ్ రజి బనూ ఖురైజా వారిని గూర్చి తీర్పు వినిపించగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కొనియాడారు. ఆపై దైవ ఆకాంక్షకు అనుగుణముగానే వారు తీర్పునిచ్చారని అన్నారు. అప్పుడు హజ్రత్ సఅద్ రజి ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లతో మరేదైన యుద్ధం చేయాలని నీవు తలచినచో అందుకు నన్ను సజీవంగా ఉంచుము. ఒకవేళ ఖురైష్‌లతో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయు యుద్ధాలు ముగిసినచో ఇక నీవు నాకు మరణంను ప్రసాదించుము. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: వారు ఆరోగ్యముగా ఉన్నప్పటికీ వారి గాయం తెరుచుకున్నది. నిజానికి ఆ గాయం చాలా చిన్నదిగానే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం ఏర్పాటు చేయించిన గుడారంలోకి వారిని తీసుకవచ్చారు. హజ్రత్‌ఆయిషా రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజిలు కూడ వారిని పరామర్శించుటకు వచ్చారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దైవ ప్రమాణం! హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజిల ఏడుస్తున్న శబ్ధం వేరు వేరుగా వినబడుచుండెను. ఆ సమయంలో నేను నా గదిలోనే ఉన్నాను. అల్లాహ్ తాలా తెల్పినట్లుగానే వారు ఉండేవారు. అనగా రుహమాఉ బైనహుం (ఫతహ్:30) అనగా వారు పరస్పరం చాలా ప్రేమాభిమానాలను కల్గి యున్నారు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 256-259, ముసన్నిద్ ఆయిషా రజి కథనం 25610 ఆలముల్ కుతుబ్ 1998)

హుదైబియా ఒప్పందను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. గత జుమాలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలసి బైతుల్లాహ్ ప్రదక్షణలు చేస్తున్నట్లుగా హుజూర్ (స) ఒక కలను చూశారు. ఆ కలను ఆధారం చేసుకొని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400ల మంది అనుచరులను వెంట తీసుకొని హిజ్రి 6వ సంవత్సరం, జుల్ ఖాయిదాహ్ మాసపు ప్రారంభంలో సోమవారం రోజున ఉదయం వేళ మదీనా నుండి ఉమ్రా సంకల్పంతో బయలు దేరినారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 749-750)

మక్కాకు చెందిన అవిశ్వాసులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కాలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి యత్నిస్తున్నారనే విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల నుండి అభిప్రాయాలను సేకరించారు. హజ్రత్ అబూబకర్ రజి తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మనం కేవలం ఉమ్రా కోసమే వచ్చాము గాని ఎవరితో యుద్ధం చేయడానికి కాదు. కావున మనం మన గమ్యస్థానానికి వెళ్ళడమే ఉత్తమం. ఒకవేళ ఎవరైన మనలను బైతుల్లాహ్ ప్రదక్షణల నుండి అడ్డుకోవడానికి ప్రయత్నించినచో మనం వారితో యుద్ధం చేద్దాం.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 37, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993).

హుదేబియా ఒప్పంద క్రమంలో ఖురైష్‌ల వైపు నుండి చర్చలు జరపడానికి బృందాల పరంపర కొనసాగినప్పుడు ఉర్వా హుజూర్ స సన్నిధికి చేరుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చర్చలు ప్రారంభించారు. ఉర్వా ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! నీవే చెప్పుము. ఒకవేళ నీవు నీ జాతి మొత్తాన్ని నాశనం చేయాలని తలచినచో ఈ అరబ్‌లో ఇంతకు ముందు ఎవరైన తమ జాతిని తామే నాశనం చేసుకున్నట్లుగా ఎవరైనా ఉన్నారా?. ఒకవేళ ఇందుకు భిన్నముగా జరిగినచో అనగా ఖురైష్‌లు జయించినచో అల్లాహ్ ప్రమాణం! నీ అనుచరులు నిన్ను ఒంటరిగా వదిలి అటు ఇటు పారిపోతారని వారి ముఖాలనే చూస్తుంటే అర్థమవుతుంది. ఈ మాటలు వినగానే హజ్రత్ అబూబకర్ రజి చాలా కోపంతో వెళ్ళు వెళ్ళు, నీ వెళ్ళి నీ దేవత అయినా లాత్ విగ్రహాన్ని ముద్దాడుకోపో! అనగా దానిని పూజించుకో అని ఉర్వాతో అన్నారు. అందుకు ఇతడెవరు? అని ఉర్వా అడిగాడు. అబూబకర్ రజి అని ప్రజలు సమాధానం ఇచ్చారు. అప్పుడు ఉర్వా మరల చూడండి! నాప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! ఒకవేళ మీ ఉపకారం మాపై లేకున్నచో అనగా దానికి పరోపకారంగా మేము మీకు ఏమి చేయనందున మౌనంగా ఉన్నాను. లేనిచో నీకు ఇందుకు తగిన సమాధానం ఇచ్చేవాడిని. హజ్రత్ అబూబకర్ రజి చేసిన ఉపకారమేమనగా, ఒక విషయంలో ఉర్వాకు పరిహారం చెల్లించవలసి వచ్చినప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారికి 10 నెలలు నిండిన ఒంటెలను వారికి ఇచ్చి సహాయం చేశాడు. మొత్తానికి ఉర్వా ఆ సమాధానంను ఇచ్చి మరల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సంభాషణల పరంపరను కొనసాగించారు.

హుదేబియా ఒప్పంద సమయంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖురైష్‌లు ఒప్పందం చేసుకున్నారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని నిజానికి మీరు దైవ ప్రవక్త కాదా! అని అడిగాను. అందుకు హుజూర్ (స) ఎందుకు కాదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు మరల నేను మనం సత్యంపై మన శత్రువులు అసత్యంపై లేరా? అని అడిగాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకు లేరు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు నేను మరల హుజూర్ (స)తో అలాగైనచో మనం ఎందుకు మన ధర్మం విషయంలో ఇంత అవమానకరమైన నిబంధనకు తలవంచాలి? అని అడిగాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను అల్లాహ్ ప్రవక్తను, కావున నేను దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శించను, అతడే నాకు సహకరించును అని సమాధానం ఇచ్చారు. అనగా నేను ఈ నిబంధనను అంగీకరిస్తున్నంత మాత్రమున నేను దేవుని ఆదేశాన్ని వ్యతిరేకించినట్లు కాదు. అతడే నాకు సహాయం చేయును అని అన్నారు. అందుకు నేను అనగా హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా అన్నాను. మనం అతి త్వరలో బైతుల్లాహ్‌కు చేరుకొని ప్రదక్షణలు చేస్తామని మీరు మాతో అనలేదా?. అందుకు హుజూర్ (స) నిస్సందేహంగా అన్నాను. కాని మనం ఈ సంవత్సరమే బైతుల్లాహ్‌ను సందర్శించుకుంటామని నేను మీకు చెప్పానా? అని అడిగారు. మనం ఈ సంవత్సరమే బైతుల్లాహ్‌ను సందర్శించు కుంటామని నేను మీకు చెప్పానా? అని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. అందుకు నేను అలా చెప్పలేదు అని అన్నాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మనం తప్పకుండా బైతుల్లాహ్‌ను సందర్శించు కుంటాము, ప్రదక్షణలు కూడ చేస్తాము. ఈ మాటలువిన్న తరువాత నేను హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకొని ఇలా అన్నాను. ఓ అబూబకర్! ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజానికి దైవ ప్రవక్త కాదా?. అందుకు వారు ఎందుకు కాదు అని సమాధానం ఇచ్చారు. మరల నేను మనం సత్యంపై మన శత్రువులు అసత్యంపై లేరా? అని అడిగాను. అందుకు వారు కూడ ఎందుకు లేరు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు నేను మరల అలాంటప్పుడుమనం ఇలాంటి అవమానకరమైన ఒప్పందాన్ని ఎందుకు చేసుకోవాలి? అని ప్రశ్నించాను. అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా అన్నారు. ఓ దేవుని వీరుడా! ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయముగా అల్లాహ్ సందేశహరులే. కాని ఏ ప్రవక్త కూడ తన దైవం పట్ల అవిధేయతను ప్రదర్శించరు. అల్లాహ్ తప్ప కుండా వారికి సహాయం అందించును. హజ్రత్ అబూబకర్ రజి కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చినట్లుగానే సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అంగీకరించిన ఒప్పందాన్ని నీవు ఖచ్చితముగా పాటించుము. అల్లాహ్ ప్రమాణం! నిశ్చయముగా హుజూర్ (స) సత్యవంతులే. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: మనం తప్పకుండా బైతుల్లాహ్‌ను సందర్శిస్తాము, దానిచుట్టూ ప్రదక్షణలు చేస్తామని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలుపలేదా?. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నిశ్చముగా తెలిపారు. కాని మీరు ఈ

సంవత్సరమే చేరుకుంటారని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మీతో అన్నారా? అని అడిగారు. అందుకు హ॥జ్రత్ ఉమర్ రజి కాదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ॥జ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. అలాగైనచో నీవు తప్పకుండా సందర్శిస్తావు, దాని చుట్టూ ప్రదక్షణలు కూడ చేస్తావు. జుహరి ఇలా పేర్కొన్నాడు. హ॥జ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపేవారు. నేను ఆ తప్పుకు ప్రాయశ్చిత్తముగా ఎన్నో సత్కార్యములు చేశాను. (సహి బుఖారి, కితాబుల్ షరత్, బాబ్ ష్షురూతి ఫిల్ జిహాది వల్ ముసాలహతి మఅఅహలిల్ హరబి వ కితాబతి ష్షురూతి, హదీస్ 2731-2732) ( ఉమ్దతుల్ ఖారి సంపుటి 14, పుట 16, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి) ఇది బుఖారికి చెందిన కథనము.

హుదేబియా ఒప్పందాన్ని గూర్చి హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఎంతో వివరణాత్మకముగా ఇలా పేర్కొన్నారు. ఉర్వా ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిది వచ్చి హుజూర్ (స)తో చర్చించడం ప్రారంభించాడు. హుజూర్ (స) అంతకు ముందు బుదేల్ బిన్ వర్కాతో చర్చించిన అంశాలను గూర్చియే చర్చించారు. ఉర్వా నిజానికి ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన సూచనల విషయంలో సంతృప్తి చేందారు. కాని అతడు ఖురైష్‌ల వైపు నుండి రాయబారిగా వచ్చినందున వారి హక్కులను కాపాడుటకు ఎక్కువగా నిబంధనలు విధించసాగాడు. ఈ క్రమంలోనే అతడు ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)!. ఒకవేళ నీవు నీ జాతితో యుద్ధం చేసి నీ జాతిని నాశనం చేయదలచినచో నీ కంటే పూర్వము అరబ్‌లో ఎవరైన ఇంతగా దౌర్జన్యం చేసినట్లు నీవు ఎవరి గురించైన విన్నావా?. అలా గాకుండా అందుకు భిన్నముగా జరిగినచో అనగా ఖురైష్‌లు జయించినచో దేవుని ప్రమాణం! నీ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఈ నీ అనుచరులు పారిపోవడానికి సమయం కూడ పట్టదని, వీరు నిన్ను విడిచి వేస్తారని నాకు అనుపిస్తుంది. ఆ సమయంలో హ॥జ్రత్ అబూబకర్ రజి కూడ ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కనే కూర్చొని ఉన్నారు. కావున ఉర్వా పదాలు విని కోపంతో ఇలా అన్నారు. వెళ్ళు వెళ్ళుము లాత్ విగ్రహాన్ని ముద్దాడుతూ కూర్చునుము. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలివేయుదుమా?. లాత్ విగ్రహం బనూ సఖీఫ్ తెగకు చెందిన ప్రముఖ విగ్రహం. హ॥జ్రత్ అబూబకర్ రజి ఉద్దేశమేమనగా, మీరు విగ్రహారాధకులు, మేము దేవున్ని ఆరాధించువారము. అలాంటప్పుడు మీరు విగ్రహాల కోసం సంయమనం, ఓర్పు పాటించవ్చును కాని మేము దేవున్ని విశ్వసిస్తూ కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలి పారిపోవడం ఎలా సాధ్యమవుతుంది?. అందుకు ఉర్వా కోపంతో ఇతడు ఎవరు? ఇలా నా మాటను ఎందుకు ఖండిస్తున్నాడు అని అడిగాడు. అందుకు ప్రజలు అబూబకర్ రజి అని సమాధానం ఇచ్చారు. అబూబకర్ పేరు వినబడగానే ఉర్వా ముఖము సిగ్గుతో క్రిందికి దిగిపోయింది. ఆపై ఇలా అన్నాడు ఓ అబూబకర్ రజి! ఒకవేళ నా పై నీ నుండి చేసిన ఒక పెద్ద ఉపకారమే లేకున్నచో దేవుని ప్రమాణం! ఈ సమయంలో ఈ మాటకు ఎలాంటి సమాధానంను ఇచ్చేవాడినో తెలిపేవాడిని అన్నాడు. ఇక్కడ కూడ హ॥జ్రత్ అబూబకర్ రజి ఒకసారి అతని అప్పును తీర్చి అతనిని కాపాడిన ప్రస్తావన చేయడమైనది.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 756-757)

బుఖారికి చెందిన ఒక కథనములో ఈ విధముగా గలదు. హుదేబియా సమయంలో ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖురైష్‌లు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. నిబంధనలు అంగీకరించబడ్డాయి. ఆ సమయంలోనే సుహైల్ బిన్ అమర్ కుమారుడైన హ॥జ్రత్ అబూ జందల్ ఇనుప గలుసుతో బంధించబడి అక్కడికి వచ్చాడు. మక్కా నుండి రాయబారిగా వచ్చిన ఉర్వా అతనిని తిరిగి అప్పగించాలని కోరాడు. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారిని ఖురైష్‌లకు అప్పగించారు.

(సహి బుఖారిచ కితాబుల్ షరూతు, బాబ్ షురూతి ఫిల్ జిహాద్ వల్ ముసాలిహతి హదీస్ సంఖ్య 2731-2732)

హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు కొంత వివరముగా తెలిపారు. హ॥జ్రత్ ఉమర్ రజి మరియు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య జరిగిన సంభాషణలను గూర్చి అనగా ఒకవేళ మీరు అల్లాహ్ యొక్క నిజమైన ప్రవక్త అయినచో మనం ఇలా అణిగిమణిగి ఎందుకు వ్యవహరించాలి? అని వివరముగా పేర్కొన్నారు. మొత్తానికి వివరముగా తెలిపారు. అనగా అబూ జందల్ ఎక్కువ చేస్తున్నాడు అని హ॥జ్రత్ ఉమర్ రజి అలా వ్యవహరించారు.

“ ముసల్మానులు ఆ సంభాషణల దృశ్యాలను చూస్తున్నారు.” అబూ జందల్ అధిక ప్రసంగం చేస్తున్నాడు. “ మతొన్మాథం వలన అతని కన్నులలో రక్త మరుగుచున్నట్లుగా కనిపిస్తున్నది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు మాత్రం అణిగిఉన్నట్లుగా కూర్చున్నాడు. కాని హ॥జ్రత్ ఉమర్ రజి తట్టుకోలేక పోయారు. వారు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని కంపిస్తున్న విధముగా ఇలా అన్నారు. హుజూర్ (స) మీరు దేవుని సత్య ప్రవక్త కారా?. అందుకు హుజూర్ (స) ప్రవక్తనే అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హ॥జ్రత్ ఉమర్ రజి మనంసత్యంపై, మన శత్రువులు అసత్యంపై లేరా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును తప్పకుండా అని సమాధానం ఇచ్చారు. మరల హ॥జ్రత్ ఉమర్ రజి అలా అయినచో మరి మనం ధర్మం విషయంలో ఎందుకు ఇంతగా తలవంచి కూర్చుకోవాలి? అని అడిగారు. అందుకు హుజూర్ (స) హ॥జ్రత్ ఉమర్ రజి స్థితి అర్థం చేసుకొని సంక్షిప్తముగా ఇలా సమాధానం ఇచ్చారు. చూడు ఉమర్! నేను దేవుని ప్రవక్తను, నాకు దేవుని ఉద్దేశం తెలుసు. కావున అందుకు భిన్నముగా నడుచుకోలేను. అతడే నాకు సహాయంను అందిస్తాడు. అయినా కూడ హ॥జ్రత్ ఉమర్ రజి వ్యక్తిత్వం ఆవేశంతో ఉడికిపోతుంది. అందుకే వారు రజి మరల ఇలా ప్రశ్నించారు. మనం బైతుల్లాహ్ చుట్టు ప్రదక్షణలు చేస్తామని మీరు మాతో చెప్పలేదా? అని హుజూర్ (స)ను అడిగారు. అందుకు హుజూర్ (స) అవును నేను చెప్పాను. కాని మనం తప్పకుండా ఈ సంవత్సరమే ప్రదక్షణలు చేస్తామని నేను మీతో చెప్పానా? అని అడిగారు. అప్పుడు హ॥జ్రత్ ఉమర్ రజి లేదు మీరు అలా చెప్పలేదు అని సమాధానం ఇచ్చారు. మరల హుజూర్ (స) ఇలా అన్నారు. అలాగైనచో వేచి ఉండుము, మీరు ఇన్షా అల్లాహ్ తప్పకుండా మక్కాకు చేరుకుంటారు. కానా ఖాబా ప్రదక్షణలు కూడ చేస్తారు అని అన్నారు. కాని ఆ ఉత్సాహం వలన హ॥జ్రత్ ఉమర్ రజికు సంతృప్తి కలుగలేదు. కాని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రత్యేక ప్రభావం వలన హ॥జ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి ప్రక్కకు జరిగి హ॥జ్రత్ అబూబకర్ రజి చెంతకు చేరుకున్నారు. వారితో కూడ ఇలాంటి ఆవేశపూరిత ప్రశ్నలను అడిగారు. అందుకు హ॥జ్రత్ అబూబకర్ రజి అలాంటి సమాధానాలనే ఇచ్చారు. ఆపై హ॥జ్రత్ అబూబకర్ రజి ఇలా నచ్చజెప్పారు. ఉమర్ నిన్ను నీవు అదుపు చేసుకో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై నీవు చేసిన వాగ్దానమును సంకల్పసిద్ధితో నెరవేర్చుటకు ప్రయత్నించుము. ఎందుకనగా దేవుని ప్రమాణం! మనం మన చేతులను అప్పగించిన ఈ మహానుభావుడు నిశ్చయముగా సత్యవంతుడు.

హ॥జ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: అప్పుడు నేను ఆవేశంలో అనేక ప్రశ్నలు సందించాను కాని తరువాత నాకు నేనుగా చాలా సిగ్గుపడ్డాను. ఆ తరువాత నేను ప్రాయశ్చిత ధోరణిలో తన బలహీనతలను దూరం చేసుకోవడం కోసం చాలా సత్కార్యములను ఆచరించాను. అనగా ధాన ధర్మాలు చేయడం నఫిలి ఉపవాసాలు పెట్టడం వంటివి చేశాను. నఫిలి నమాజ్‌లు చదివాను, బానిసలను విడిపించాను. తద్వారా నా బలహీన కలంకంను కడిగి వేసుకోవాలని ప్రయత్నించాను. ”

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 767-768)

హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హుదేబియా ఒప్పందంను గూర్చి ఇలా పేర్కొన్నారు. “ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాన కాబా ప్రదక్షణల కోసం బయలు దేరగా మక్కాకు చెందిన అవిశ్వాసులు ఈ విషయాన్ని తెలుసుకొని తమ ఒక నాయకుడిని హుజూర్ (స) వైపు పంపుచూ ఈ సంవత్సరం ప్రదక్షణల కోసం రాకుండ అడ్డుకోవాలని ఆదేశించారు. మొత్తానికి ఆ నాయకుడు హుజూర్ (స) వద్దకు చేరుకొని చర్చలు జరపడం ప్రారంభించారు. చర్చల సమయంలో అతడు హుజూర్ (స) గడ్డాన్ని పట్టుకొని మీరు ఈ సంవత్సరం ప్రదక్షణలను వాయిద వేసుకోని మరెప్పుడైన మక్కాకు రండి అని అభ్యర్థించాడు.” హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. “ ఆసియా ప్రజలు ఏదేని విషయాన్ని ఒప్పించడం కోసం ఎదుటి వ్యక్తి గడ్డాన్ని పట్టుకుంటారు. లేదా తమ గడ్డాన్ని పట్టుకొని చూడు! నేను ఈ జాతికి నాయకుడిని, అనుభవంతో చెప్పుతున్నాను, కావున నా మాటను విను అని నచ్చజెప్పుతారు. కావున ఆ నాయకుడు కూడ తన మాటను ఒప్పించుకోవడం కోసం హుజూర్ (స) గడ్డాన్ని పట్టుకున్నాడు. ఆ దృశ్యాన్ని చూసి ఒక అనుచరుడు తన ఖడ్గమును చేత పట్టుకొని నీ అపవిత్ర చేతిని ముందుగా వెనుకకు తీసుకో అని ఆ నాయకుడిని హెచ్చరించారు. ఆ నాయకుడు ఖడ్గాన్ని పట్టుకున్న ఆ అనుచరుడిని గుర్తుపట్టి నీవు ఫలాన ఫలాన సమయంలో మాకు ఉపకారం చేసిన వ్యక్తివే కదా? అని అడిగారు. ఆ మాటలను విని ఆ అనుచరుడు మౌనంగా వెనుకకు జరిగారు. ఆ నాయకుడు మరల తన మాటను ఒప్పించుకోవడం కోసం హుజూర్ (స) గడ్డాన్ని పట్టుకున్నాడు. ఆ నాయకుడు అలా గడ్డాన్ని పట్టుకోవడాన్ని చూసి మాకు పట్టరాని కోపం వచ్చేదని అనుచరులు అన్నారు. కాని ఆ సమయంలో మాకు ఆ నాయకుడి

ఉపకారం పొందని ఏ వ్యక్తి కూడ కనిపించలేదు. కాని మా మనస్సులో మాత్రం అతని ఉపకారం పొందని ఏ ఒక్కరైన ఉన్నచో ఎంత బాగుండునో అని మేము ఆలోచించ సాగాము. అంతలోనే ఒక వ్యక్తి మా అందరి ముందుకు వచ్చాడు. ఆ వ్యక్తి తల నుండి పాదాల వరకు కవచాన్ని ధరించాడు. ఎంతో గట్టిగా ఆ నాయకుడితో ఇలా అన్నారు. నీ అపవిత్ర చేతిని వెనుకకు తీసుకో అని హెచ్చరించాడు. ఆ వ్యక్తి హ్రజత్ అబూబకర్ రజి. వారు ఇలా అన్నారు. వారిని చూడగా ఆ నాయకుడు వారితో ఇలా అన్నాడు. ఆం నిన్ను నేను ఏమి అనను, ఎందుకనగా నేను ఎన్నడు నీకు ఉపకారం చేయలేదు. (హిందుస్తానీ ఉల్జనోంకా ఆసాన్ తరీన్ హల్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 560)

జుల్ ఖాయిదా హిజ్రి 6వ సంవత్సరంన హుదేబియా ఒప్పందంను వ్రాసుకున్నారు. ఆ ఒప్పందానికి రెండు ప్రతులను కూడ తయారు చేయించారు. వాటిపై సాక్షులుగా చాలా మంది గౌరవనీయులు సంతకాలు చేశారు. ముసల్మానుల వైపు నుండి హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ ఉస్మాన్ రజి, హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హ్రజత్ సాఅద్ బిన్ అబీ వఖాస్ రజి, హ్రజత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిలు సంతకాలు చేశారు. ఈ విషయాన్ని సీరత్ ఖాతమున్నబియ్యీన్ నుండి సేకరించడం జరిగింది.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 769)

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు. హుదేబియ ఒప్పందంను మించిన గొప్ప విజయం మాకు మరెక్కడ లభించలేదు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 64, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

సిరియా హ్రజత్ అబూబకర్ రజి బనూ ఫజారహ్‌తో చేసిన యుద్ధాన్ని గూర్చి ఇలా తెలిపారు. ఈ యుద్ధం హిజ్రి 6వ సంవత్సరంలో జరిగింది. బనూ ఫజార తెగవారు నజద్ మరియు వాదిల్ ఖురాలో నివసించేవారు.

(ఫ్రాంగ్ సీరత్, పుట 64, జవాహిర్ అకాడమి కరాచి, 2003)

అత్తబ్ఖాతుల్ కుబ్రా మరియు సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఈ విధముగా గలదు. ఈ యుద్ధం హ్రజత్ జైద్ బిన్ హారిస్ రజి నాయకత్వంలో జరిగింది.

(అత్తబ్ఖాతుల్‌కుబ్రా సంపుటి 2, పుట 69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)( సీరతుల్ హల్బియా లి ఇబ్నే హష్షామ్ పుట 875, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

కాని సహి ముస్లిం మరియు సునన్ అబీ దావూద్ హదీస్‌ల ద్వారా తెలియునదేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబూబకర్ రజిను ఈ యుద్ధానికి అమీర్‌గా నియమించారు. ఈ క్రమంలోనే సహి ముస్లిం యొక్క కథనములో ఇలా గలదు. అయాస్ బిన్ సల్మా ఇలా ఉల్లేఖించారు. నాతో నా తండ్రి ఇలా అన్నారు. వారు ఇలా తెలిపారు. మేము ఫజార తెగవారితో యుద్ధం చేశాము. మాకు నాయకుడిగా హ్రజత్ అబూబకర్ రజి కొనసాగారు. వారి రజిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమీర్‌గా నియమించారు.

(సహి ముస్లిం, కితాబుల్ జిహాద్ వసిర్రూ, బాబ్ తన్ఫీలు వఫదల్ ముస్లిమీన్ బిల్ ఆసారి, హదీస్ 4573)( సునన్ అబీ దావూద్ , కితాబుల్ జిహాద్, బాబ్ రుక్సతి ఫిల్ మద్‌రికైన్ య్‌ఫ్రకూ బైనహుం హదీస్ 2697)

హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ యుద్ధంను గూర్చి ఇలా పేర్కొన్నారు. “ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కూడిన క సైన్యాన్ని హ్రజత్ అబూబకర్ రజి నాయకత్వంలో బనూ ఫజార తెగ వైపు పంపారు. ఈ తెగ వారు ముసల్మానులకు వ్యతిరేకముగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ సైన్యంలో సల్మా బిన్ అక్వా కూడ పాల్గొన్నారు. వీరు బాణాలు వేయడంలో మరియు వేగంగా పరుగెత్తడంలో చాలా నేర్పరి. సల్మా బిన్ అక్వా ఇలా తెలిపారు. మేము ఫజర్ నమాజ్ సమయానికి కంటే ముందు ఆయా తెగల వద్దకు చేరుకున్నాము. మేము ఫజర్ నమాజ్ చదివిన తరువాత దాడి చేయండి అని హ్రజత్ అబూబకర్ రజి ఆదేశాలు జారి చేశారు. మేము ఫజార తెగ వారితో పోరాడుతూ వారి చెలిమ వద్దకు చేరుకున్నాము. అప్పటి వరకు అనేక మంది అన్యారాధులు హతమయ్యారు. ఆ తరువాత అనేక మంది యుద్ధ మైదానంను వీడి పారిపోయారు. చాలా మందిని మేము ఖైదీలుగా పట్టుకున్నాము. సల్మా ఇలా ఉల్లేఖించారు. పారిపోయే వారిలో కొందరు పిల్లలు, మహిళలు ఉన్నారు. వారు త్వరత్వరగా సమీపంలో ఉన్నటు వంటి ఒక కొండపైకి పరుగులు తీశారు. నేను వారి మరియు ఆ కొండల మధ్యలో భాణాలు వేయడం ప్రారంభించాను. ఫలితముగా వారు భయభ్రాంతులకు గురై అక్కడే నిలిచిపోయారు. మేము వారిని ఖైదీలుగా పట్టుకున్నాము. ఆ ఖైదీలలో ఒక వృద్ధురాలు కూడ ఉన్నది. ఆమే ఒక ఎర్రటి దుప్పటిని కప్పుకున్నది. ఆ వృద్ధురాలికి తోడుగా ఆమే కుమార్తే కూడ ఉన్నది. నేను వారందరిని పట్టుకొని హ్రజత్ అబూబకర్ రజి వద్దకు తీసుకొని వచ్చాను. వారు రజి ఆ వృద్ధురాలి కుమార్తె పంపక బాధ్యతలను నాకు అప్పగించారు. ఆ తరువాత మేము మదీనాకు చేరుకున్న తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆ బాలికను నా నుండి తీసుకొని ఆ బాలికను మక్కాకు పంపించి అందుకు ప్రతి ఫలముగా మక్కాలో ఖైది చేయబడిన అనేక మంది ముసల్మాను ఖైదీలను విడిపించారు.

ఘజ్వా ఖైబర్‌ను గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 7వ సంవత్సరం ముహర్రం మాసంలో ఖైబర్ వైపు ప్రయాణ మయ్యారు. ఖైబర్ ప్రాంతం ఖర్జూర తోటలతో నిండి యున్నది. ఈ నగరం మదీనా నుండి 184 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అగ్ని పర్వతాలు వరుసగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో యూదులకు చెందిన అనేక కోటలు ఉండేవి. వాటిలోని కొన్ని కోటల ఆనవాళ్ళు నేటికి కూడ కనిపిస్తుంటాయి. ఆ కోటలను ముసల్మానులు ఖైబర్ యుద్ధంలోనే జయించారు. ఈ ప్రాంతం, ఎంతో సుభక్షితంగా యూదులకు కేంద్రముగా ఉండేది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధానికి వస్తున్నప్పుడు మదీనాకు సిబాఅ బిన్ ఉర్ఫుత ఘిఫారిని అమీర్‌గా నియమించారు. (తారీఖే తబ్రీ, సంపుటి 3, పుట 144, జికరుల్ అహ్దీసుల్ కాయినతు ఫి సనతి సబ్అ మినల్ హిజ్రి, ఘజ్వా ఖైబర్, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2002) ( ఇట్లస్ సీరత్ నబ్వీ డాక్టర్ షౌఖీ అబుల్ ఖలీల్ పుట 330, దారుస్సలాం) (ఫ్రాంగ్ సీరత్ పుట 117, జవారి అకాడమీ కరాచి 2003)

ఖైబర్ కోటలను 10 రోజుల కంటే ఎక్కువ రోజుల వరకు ముట్టడి చేశారు.

(అల్ మవాహిబుద్దునియా సంపుటి 1, పుట 517, ఘజ్వా ఖైబరుల్ మక్తబల్ ఇస్లామి 2004)

హ్రజత్ బురైదా రజియల్లాహ్ తాలా అన్హా ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా తల నొప్పి వచ్చేది. ఆ సమయంలో హుజూర్ (స) ఒకటి రెండు రోజుల వరకు బయటికి వచ్చేవారు కాదు. హుజూర్ (స) ఖైబర్‌కు చేరుకున్న రోజున కూడ హుజూర్ (స)కు విపరీతమైన తల నొప్పి ప్రారంభమైనది. ఫలితముగా హుజూర్ (స) ప్రజలలోకి వచ్చేవారు కాదు. తల నొప్పి వచ్చేది. దర్దే షఖీఖను మైగ్రేన్ అని కూడ అంటారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబూబకర్ సిద్ధీఖ్ రజిను కతియబ కోటల వైపు పంపారు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును వారు రజి తీసుకున్నారు. శత్రువులతో తీవ్రముగా పోరాడారు. చాలా భీకరమైన యుద్ధం జరిగింది. ఆ రోజు తిరిగి వచ్చారు. కాని విజయం లభించలేదు. నిజానికి వారు చాలా ప్రయత్నించారు. ఆ తరువాత హ్రజత్ ఉమర్ రజిను హుజూర్ (స)ను పిలిపించారు. వారు కూడ హుజూర్ స పతాకమును పట్టుకున్నారు. చాలా భీకరమైన యుద్ధం చేశారు. వీరు నిన్నటి కంటే ఎక్కువ భీకరముగా పోరాటం చేశారు. మొత్తానికి వారు రజి కూడ తిరిగి వచ్చారు కాని విజయం లభించలేదు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 124, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

సీరత్ మరియు చారిత్రత్మాక గ్రంథాలలో ఈ విధముగా గలదు. హ్రజత్ అబూబకర్ రజి మరియు హ్రజత్ ఉమర్ రజిలను ఒకరి తరువాత మరొకరిని అమీర్‌గా నియమించారు. కాని వారి చేతుల మీదుగా విజయం లభించలేదు. మొత్తానికి సయ్యదినా సిద్ధీఖే అక్బర్ అనే గ్రంథం ఫిబ్రవరి 2010లో లాహోర్‌లో ప్రచురించడం జరిగింది. మన పరిశోధన కమిటి వారు ఈ పుస్తకాన్ని చూసి నాకు తెలిపారు. దాని రచయిత ఇలా వ్రాసారు. హ్రజత్ అబూబకర్ రజి ఆ కోటలను జయించారని పేర్కొన్నారు కాని అందుకు తగిన ఆధారాలను పొందుపర్చలేదు. మొత్తానికి రచయిత ఇలా వ్రాసాడు. ఒక కోటను జయించడం కోసం హ్రజత్ అబూబకర్ రజిను అమీర్ గాన నియమించగా ఆ కోటను వారు జయించారు. రెండవ కోటను జయించడం కోసం హ్రజత్ ఉమర్ రజిను అమీర్‌గా నియమించగా వారు రజి కూడ ఆ కోటను జయించారు. మూడవ కోటను జయించడం కోసం ముహమ్మద్ బిన్ సల్మాను రజిను అమీర్‌గా నియమించారు. కాని వారి చేతిలో ఈ కోట జయించబడలేదు. అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఉదయం నేను ఒకరిని సైన్యానికి అమీర్‌గా నియమించి అతనికి పతాకమును అందిస్తాను. ఆ వ్యక్తి అల్లాహ్‌కు మరియు అతని ప్రవక్తకు చాలా సన్నిహితుడు. ఆ వ్యక్తి చేతుల మీదుగా

ఆ కోట జయించబడును. అలా హజ్రత్ అలీ రజికు పతాకంను అందించడం జరిగింది. ఫలితముగా ఖమూస్ అనే కోట జయించడం జరిగింది.

(సయ్యదినా సిద్దీఖ్ అక్బర్ రజి పుట 49, అల్ హాజ్ హకీం గులాం నబీ ఎం.ఏ ప్రచురణ అద్బియాత్ లాహెూర్)

ఖైబర్ యుద్ధంను గూర్చి వక్దిలో ఒక కథనము గలదు. ప్రజలు ఈ చారిత్రక గ్రంథాలను చదువుతుంటారు కావున ఈ కథనమును గూర్చి కూడ ప్రస్తావించెదను. కాని ఇది వంద శాతం సరైనదని చెప్పలేము. మొత్తానికి రచయిత ఇలా వ్రాసాడు. ఖైబర్ యుద్ధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుడు హజ్రత్ హుబ్బాబ్ బిన్ మున్జిర్ రజి హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! యూదులు తమ ఖర్జూర తోటలను తమ సంతానం కంటే ఎక్కువ అపురూపముగా చూస్తారు. కావున మీరు ఆ ఖర్జూర తోటలను నరికి వేయించండి. ఆ సలహా మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖర్జూర తోటలను నరికి వేయమని ఆదేశించారు. అప్పుడు ముసల్మానులు చాలా త్వరగా ఆ తోటలను నరికి వేశారు. ఇక్కడ పేర్కొన్న ఆంశం వంద శాతం సరైనదని చెప్పలేము. మొత్తానికి తరువాత ఆంశం సరైనదిగా కనిపిస్తుంది. మరల ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నిశ్చయముగా వైభవోపేతుడైన అల్లాహ్ మీతో ఖైబర్‌ను గూర్చి వాగ్దానం చేశాడు. అతడు మీతో చేసిన తన వాగ్దానంను నిశ్చయముగా నెరవేర్చును. మీరు ఖర్జూర తోటనునరికి వేయకండి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర తోటను నరికి వేయకూడని ప్రకటించాలని ఆదేశించారు.

(కితాబుల్ మఘాజి లిల్ వఖ్ది, సంపుటి 2, పుట 120, బాబ్ ఘజ్వా ఖైబర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2004)

అల్లాహ్ తాలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖైబర్ యుద్ధంలో విజయాన్ని ప్రసాదించాడు. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆందులోని ఒక ప్రత్యేక లోయ కతీబను తమ బంధువులు, కుటుంబీకులకు, ముసల్మాను స్త్రీ, పురుషులకు బహుమానంగా పంచిపెట్టారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహిస్సలాం ఇతర బంధువులు గాకుండా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు కూడ 100 విస్కుల ఖర్జూర ఫలములను బహుకరించారు.

(సీరతుల్ హల్బియతు లి ఇబ్నే హష్షామ్, పుట 707, జికర్ మఖాసిం ఖైబర్ అమ్‌వాలుహో దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)

ఒక విస్కుకు 60 సాఆలు ఉంటాయి, ఒక సాఆ కు రెండున్నర కిలోలు ఉంటాయి. (లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 487, సంపుటి 2, పుట 648) ఈ విధముగా సుమారు 375 క్వింటాల ఖర్జూర ఫలములు హజ్రత్ అబూబకర్‌రజికు భాగంగా లభించాయి.

హజ్రత్ అబూబకర్ రజి చేపట్టిన నజద్ యుద్ధంనుగూర్చి ఈ విధముగా గలదు. నజద్ ఒక సగ ఎడారి ప్రాంతం. అయినా కూడ పచ్చదనంతో నిండి ఉంటుంది. ఈ ప్రాంతంలో అనేక లోయలు, కొండలు ఉంటాయి. ఈ ప్రాంతం దక్షిణ దిశలో యమన్ వరకు, ఉత్తర దిశలో సిరియా మరియు ఇరాక్ వరకు వ్యాపించి ఉన్నది. ఈ ప్రాంతానికి పడమర దిశలో హిజాజ్ ఎడారి గలదు. ఈ ప్రాంతం సముద్ర మట్టం నుండి 1200ల మీటర్ల ఎత్తులో ఉన్నది. ఈ ఎత్తు వలనే దీనిని నజద్ ప్రాంతమని అంటారు.

(ఫ్రాంగ్ సీరత్, పుట 297, జవారి అకాడమి కరాచి 2003)

నజద్ ప్రాంతానికి చెందిన బనూ కిలాబ్ అనే తెగవారు ముసల్మానులకు వ్యతిరేకముగా వ్యవహరించసాగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను వారిని శిక్షించడం కోసం నజద్ ప్రాంతానికి పంపించారు. ఈ యుద్ధం హిజ్రి 7వ సంవత్సరం, షఅబాన్ మాసంలో జరిగింది. హజ్రత్ సల్మా బిన్ అకూఉ రజితో ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను పంపారు. వారిని మాపై అమీర్‌గా నియమించారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సిరియతు అబూబకర్ ఇలా బనీ కిలాబ్, నజద్ సంపుటి 6, పుట 131, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)

హుదేబియా ఒప్పందం తరువాత అబూసుఫ్యాన్ మక్కా నుండి వచ్చిన విషయంను గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. హుదేబియా ఒప్పందంకు వ్యతిరేకముగా వ్యవహరిస్తూ ఖురైష్‌ల మిత్రపక్షమైన బనూ బకర్ తెగవారు ముసల్మానుల మిత్ర పక్షమైన బనూ ఖుజాఅ తెగ వారిపై దాడి చేశారు. ఖురైష్‌లు ఆయుధాలు, గుర్రాల రూపంలో బనూ బకర్ వారికి సహాయం అందించారు. హుదేబియా ఒప్పంద నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోలేదు. అంతకు మించి మేము ఏ ఒప్పందాన్ని లెక్కచేయము అని ఎంతో గర్వముతో ప్రగల్భాలు పలికారు. ఆ సందర్భములో అబూ సుఫ్యాన్ మదీనాకు చేరుకొని హుదేబియా ఒప్పందంను మరల నూతనంగా చేసుకుందామని విన్నవించుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాడు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో మాట్లాడలేదు. ఆ తరువాత అతడు అబూబకర్ రజి వద్దకు చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడమని కోరాడు. కాని వారు రజి అందుకు నిరాకరించారు. హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావనలో ప్రస్తావించినట్లుగా అతడు హజ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకున్నాడు. కాని హజ్రత్ ఉమర్ రజికూడ నిరాకరించారు. మొత్తానికి అతడు నిరాశ నిస్పృహలతో వెనుదిరిగి మక్కాకు వెళ్ళిపోయాడు.

( సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 734-735, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001) (షరఅ జర్ఖాని సంపుటి 3, పుట 379-380, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)

మక్కా విజయం ఘట్టం, ఈ యుద్ధాన్ని వైభవోపేతమైన విజయ ఘట్టమని కూడ అంటారు. (షరఅ జర్ఖాని సంపుటి 6, పుట 386, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ )

మక్కా యుద్ధం హిజ్రి8 వ సంవత్సరం రమజాన్ మాసంలో జరిగింది. తారీఖే తిబ్రీలో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణానికి సిద్ధం కమ్మని ప్రజలను ఆదేశించిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుటుంబ సభ్యులతో తమ ప్రయాణం కోసం కూడ ఏర్పాట్లు చేయమని తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి తమ కుమార్తె హజ్రత్ ఆయిషా రజి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో హజ్రత్ ఆయిషా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఓ నా కుమార్తే! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సామాగ్రిని తయారు చేస్తున్నావు, ఇలా చేయమని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు ఏమైనా చెప్పారా? అని అడిగారు. అందుకు వారు రజి అవును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడి వెళ్ళుచున్నారనే విషయం మీకేమైనా తెలుసా? అని మరల హజ్రత్ అబూబకర్ రజి అడిగారు. అందుకు హజ్రత్ ఆయిషా రజి ఆ విషయం గూర్చి నాకు ఏమాత్రం తెలియదు అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తాము మక్కాకు వెళ్ళుచున్నామని ప్రజలకు తెలిపారు. హుజూర్ (స) ప్రజలను వెంటనే సిద్ధం కమ్మని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఆపై ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! మేము మక్కా చేరువరకు ఖురైష్‌ల గూడచారులకు, వారికి గోప్యముగా సమాచారం చేరవేయు వారలకు కూడ ఈ విషయం తెలియకుండా చూడుము. ఆ తరువాత ప్రజలు తమ ఏర్పాట్లను ప్రారంభించారు.

(తారీఖే తబ్రీ లి అబీ జఅఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ జికరుల్ ఖబర్ అన్ ఫతహ్ మక్కా సంపుటి 3, పుట 166, దారుల్ ఫికర్ బెహరూత్ 2002)

ఈ యుద్ధమును గూర్చి వివరముగా సీరత్ హల్బియాలో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఆయిషా రజిను వివరాలు అడుగు చుండగా ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్ (స)! మీరు ఏదేని ప్రయాణం చేస్తున్నారా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి నేను కూడ ఏర్పాట్లు చేసుకోనా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) చేసుకొమ్మని అనుమతి నిచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి మరల ఓ రసూలుల్లాహ్ (స)! మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారో తెలుసుకోవచ్చునా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఖురైష్‌లతో పోరాడడానికి అని సమాధానం ఇచ్చి వెంటనే మరల హుజూర్ (స) అబూబకర్ ఈ విషయాన్ని ప్రస్తుతానికి గోప్యముగానే ఉంచుము అని అన్నారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ప్రయాణానికి సిద్ధం కమ్మని ఆదేశించారు. కాని ఎక్కడికి వెళ్ళుచున్నాము అనే విషయాన్ని మాత్రం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరికి తెలియకుండా జాగ్రత పడ్డారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఖురైష్‌లు మరియు మన మధ్యలో జరిగిన ఒప్పందానికి ఇంకా సమయం ఉన్నదికదా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఉన్నది కాని వారు ద్రోహానికి పాల్పడ్డారు, ఒప్పందాన్ని భంగపరిచారు. కాని నేను నీకు చెప్పిన ఈ

విషయాన్ని గోప్యముగానే ఉండనీవుము అని చెప్పారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ అబూబకర్ రజి హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఏ ప్రాంతానికైన ప్రయాణం చేస్తున్నారా? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ అబూబకర్ రజి మరల బహుశా మీరు బనూ అస్ఫర్ అనగా రోమన్‌ల వైపు ప్రయాణిస్తున్నారని అనుకుంటున్నాను అని అన్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కాదు అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ అబూబకర్ రజి మరల బహుశా మీరు ఖురైష్‌ల వైపు వెళ్ళుచున్నారని అనుకుంటున్నాను అని అన్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. మరల హ్రజత్ అబూబకర రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) కాని మన మరియు వారి మధ్యలో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇంకా సమయం ఉన్నది కదా? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు బనూకఅబ్ అనగా బనూ ఖుజాఅ వారిని ఏమి చేశారో మీకు తెలియదా? అని గుర్తు చేశారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గ్రామీణ మరియు మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాల ముసల్మానులకు ఈ సందేశాన్ని పంపించారు. ఎవరైతే అల్లాహ్ మరియు పరలోకనందు విశ్వాసాన్ని కల్గియున్నాడో వారు రమజాన్ మాసంలో మదీనాకు చేరుకోండి. అలా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం అరబ్ తెగల వారు మదీనాలో ఏకమయ్యారు. మదీనాకు చేరుకున్న తెగల పేర్లు ఈ విధముగా గలవు. బనూ అస్లం, బనూ ఘిఫ్ఫార్, బనూ ముజైనా, బనూ అష్జఅ, బనూ జుహైన. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! మేము అకస్మాత్తుగా ఖురైష్‌ల ప్రాంతానికి చేరుకునేంత వరకు ఖురైష్‌ల గుడాచారులకు, వారికి సమాచారంను చేరవేయువారికి ఈ విషయం తెలియకుండా గోప్యముగా ఉంచుము. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని మార్గాలపై వచ్చిపోయేవారిని కనిపెట్టుకొని ఉండడం కోసం పర్యవేక్షకుల బృందాలను కూర్చోబెట్టారు. ఆపై వారితో ముసల్మానుల ఏర్పాట్లను గూర్చి ఖురైష్‌లకు తెలియకుండా ఉండడం కోసం అనుమానస్పధ వ్యక్తులు ఎవరైన కనిపించినచో వారిని మీ ఆధీనంలోకి తీసుకోండి అని ఆదేశాలు జారి చేశారు.

(సీరత్ హల్బియా, సంపుటి 3, పుట 107-108, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

ఈ అంశాన్ని గూర్చి తెల్పుచూ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక శ్రీమతితో మీరు నా ప్రయాణానికి ఏర్పాట్లు చేయండి అని అన్నారు. అందుకు వారు ప్రయాణానికి కావలసిన ఏర్పాట్లను చేయడం ప్రారంభించారు. హ్రజత్ ఆయిషా రజితో హుజూర్ (స) నా కోసం సత్తూ ఏర్పాటు చేయండి, పప్పు దాన్యాలను వేయించి పెట్టమని అన్నారు. ఆ కాలంలో ఇలాంటి ఏర్పాట్లే చేసేవారు. కావున వారు రజి పప్పు దాన్యాలలో ఉన్నటు వంటి రాళ్ళను, మట్టి పెడ్డలను వేరు చేయసాగారు. ఆ తరుణంలోనే హ్రజత్ అబూబకర్ రజి తమ కుమార్తె ఇంటికి వచ్చారు. వారు రజి ఈ ఏర్పాట్లను చూసి హ్రజత్ ఆయిషా రజితో ఏం జరుగుతుంది? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదైన ప్రయాణానికి వెళ్ళుచున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు రజి బహుశా ప్రయాణం కోసమే అని అనుకుంటాను , హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం కోసం ఏర్పాట్లు చేయమని అన్నారు అని తెలిపారు. అందుకు హ్రజత్ అబూబకర్ రజి ఏదైన యుద్ధానికా? అని అడిగారు. అందుకు వారు రజి నాకు తెలియదు అని సమాధానం ఇచ్చారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ప్రయాణం కోసం ఏర్పాట్లు చేయమని మాత్రమే చెప్పారు కావున మేము ఏర్పాట్లు చేస్తున్నాము అని సమాధానం ఇచ్చారు. రెండు మూడు రోజుల తరువాత హుజూర్ (స) హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజిలను పిలిపించి వారితో ఇలా అన్నారు. చూడండి ఖుజా వారు నా వద్దకు వచ్చారు. ఆ తరువాత వారు ఈ విషయాన్ని వినిపించారు, అల్లాహ్ తాలా వారు ద్రోహానికి పాల్పడినా ఈ విషయాన్ని నాకు వారి కంటే ముందే తెలిపాడు. వాస్తవానికి మనం వారితో ఒప్పందం చేసుకున్నాము. కాని ఇప్పుడు మనం భయంతో, మక్కా వారి దుశ్చర్యలను, బల ప్రయోగాలను చూస్తూ వారిని ఎదురించకుండా కూర్చోడం అనేది మన విశ్వాసానికి అప్రతిష్ట అనబడుతుంది అని వారికి తెల్పి మనం అక్కడి వెళ్ళాలి ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగారు. అందుకు హ్రజత్ అబూబకర్ రజి ఓ రసూలుల్లాహ్ (స)! మీరు వారితో ఒప్పందం చేసుకున్నారు. పైగా వారు మీ జాతి ప్రజలు అని అన్నారు. అర్థమేమనగా, మీరే మీ జాతిని నాశనం చేస్తారా?. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనం మన జాతిని నాశనం చేయము. కాని ఒప్పందాన్ని ఉల్లంఘించిన వారినే శిక్షించుదాం అని అన్నారు. ఆ తరువాత హ్రజత్ ఉమర్ రజిను అడిగారు. అందుకు వారు బిస్మిల్లాహ్ ఇలాంటి ఒక రోజు రావాలని, మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడు క్రమంలో అవిశ్వాసులతో యుద్ధం చేయాలని నేను ప్రతి రోజు దుఆ చేస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా అన్నారు: అబూబకర్ చాలా సున్నిత స్వభావం గలవారు. కాని ఉమర్ రజికంటే ఎక్కువగా వాస్తవాలను గుర్తు చేస్తుంటారు.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాట్లు చేయమని ఆదేశించారు. ఆ తరువాత హుజూర్ (స) అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించువారు రమజాన్ మాసపు ప్రారంభ రోజులలో మదీనాకు చేరుకోండి అని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారికి ఒక సందేశాన్ని పంపించారు. మొత్తానికి సైన్యం ఏకం కావడం ప్రారంభమైనది. కొన్ని వేల మందితో కూడిన సైన్యం సిద్ధమైనది. హుజూర్ (స) యుద్ధం కోసం బయలు దేరినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి బయలు దేరడానికి ముందు ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నీవు మక్కా వారి వినికిడిని దూరం చేయమని, వారి గుడాచారులను అంధులుగా మార్చమని, వారు మమ్ములను చూడకూడదు, వారి వరకు మా ప్రయాణ విషయం చేరకుండ ఉండాలని దుఆ చేస్తున్నాను. ఆ తరువాత హుజూర్ (స) బయలు దేరినారు. నిజానికి మదీనాలో వందలాది మంది దాంభికులు ఉన్నారు. అయినా కూడ 10వేల మందితో కూడిన సైన్యం భయలు దేరుతున్నా కూడ ఈ సమాచారం మక్కా వారి వరకు చేరలేదు.

(సేరే రూహాని, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పుట 260-262) ఇది అల్లాహ్ తాలా యొక్క పని.

తబ్ఖాతే ఇబ్నే సఅద్ లో ఈ విధముగా లిఖించబడింది. ముసల్మానుల సైన్యం ఇషా సమయానికకి మర్రు జ్జుహరాన్ ప్రాంతానికి చేరుకున్నది. మర్రు జ్జుహరాన్ అనే ప్రాంతం మక్కా నుండి మదీనాకు వెళ్ళు మార్గంలో 25 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. అనగా మక్కా 25 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. హుజూర్ (స) 10వేల అగ్ని గుండాలను రాజేయించండి అని అనుచరులను ఆదేశించారు. హుజూర్ (స) ప్రయాణంను గూర్చి సమాచారం ఖురైష్‌లకు ఏ మాత్రం తెలియదు. వారు బాధలో ఉన్నారు. హుజూర్ (స) వారితో యుద్ధం చేస్తారని వారు ముందునుండే భయపడుతున్నారు. వారికి ఈ భయం ముందు నుండే ఉన్నది. వారికి సమాచారం అయితే చేరలేదు. కాని ఖురైష్‌లతో యుద్ధం తప్పకుండా జరుగుతుందని వారు భావించుకోసాగారు. ఆ భయమే వారిని పట్టుకున్నది. ప్రయాణంను గూర్చిన సమాచారం మక్కా వారికి తెలిసిందని ఇక్కడ తప్పుగా వ్రాసారు. ఇక్కడికి చేరుకున్న తరువాతనే మక్కా వారికి వాస్తవం తెలిసింది. ఈ సైన్యం అక్కడ బస చేసినప్పుడు 10వేల చోట్ల అగ్ని గుండాలను రాజేశారు. అక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకొని రమ్మని ఖురైష్‌లు అబూ సుఫ్యాన్‌ను పంపించారు. ఆపై ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను కలిసినచో మా కోసం అభయాన్ని తీసుకరండి అని అన్నారు. అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్, హకీం బిన్ హిజాం, బుదైల్ బిన్ వర్కాలు బయలు దేరినారు. వారు సైన్యాన్ని చూసి చాలా కంగారు పడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రాత్రి వేళ కాపలా కోసం హ్రజత్ ఉమర్ రజిను నియమించారు. హ్రజత్ అబ్బాస్ రజి అబూ సుఫ్యాన్ మాటలను వినగానే అబూసుఫ్యాన్ బిరుదైన అబూ హంజాలాఅనే పేరుతో గట్టిగా పిలిచారు. అందుకు అతడు లబ్బైక్ అని సమాధానం ఇచ్చాడు. నీ వెనుకాల ఏమి ఉన్నది?. అబూసుఫ్యాన్ హ్రజత్ అబ్బాస్ రజితో నీ వెనకాల ఏమి ఉన్నది ?అని అడిగారు. అందుకు వారు రజి 10వేల సైన్యంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారు అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ అబ్బాస్ రజి అతనికి అభయాన్ని ఇచ్చాడు. అతడిని అతని ఇద్దరు మిత్రులను వెంటపెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళారు. ముగ్గురు ఇస్లాంను స్వీకరించారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 02-103, ఘజ్వా రసూలుల్లాహ్ ఆముల్ ఫతహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2017) ( ఇట్లస్ సీరతున్నబి (స) పుట 396 మక్తబ దారుస్సలాం)

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలు

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ అనేక ఖుత్బాలలో, ఉపన్యాసములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలను ప్రస్తావించినారు. వివిధ సమయములలో వీటిని నేను ప్రస్తావించినాను, నేడు కూడ కొన్నిటిని ప్రస్తావింతును.

అల్లాహ్ తఆలా తన వైపు నుండి ఒకరిని నియమించినప్పుడు లేదా సందేశహరులను పంపినప్పుడు వారికి సహకరించును, సహాయ మందించుననే అంశంను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక జుమా ప్రసంగంలో ప్రస్తావించినారు. సత్యమును బహిర్గత పరచుటకు, ప్రపంచములోని అధిక జనాభాను వారి నేరముల వలన శిక్షించదలచినచో శిక్షించుటకు సంశయించడు. వారిని తప్పక శిక్షించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయంపై తెలిపిన ఒక కథను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. బాల్యములో మాకు కథలు వినాలనే ఉత్సాహము అధికముగా ఉండేది. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కోరగా గుణపాఠము కలిగింపజేసే కథలు మాకు వినిపించేవారు. ( ఈ అంశంను తెలుపుచు మరల వారు (ర.అ) ఇట్లనిరి) అలా వారు (అ.స) వినిపించిన కథలలో ఒకకథ నేటికి నాకు గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వినిపించిన ఆ కథ ఇలా కలదు. హజ్రత్ నూహ్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రజలు చాలా చెడిపోయినందున, పాపములు అధికముగా చేసినందున తూఫాన్ వచ్చినది. ఆ కథ ప్రకారం ఒక పర్వతపు శిఖరంపై ఒక వృక్షము ఉండెను, ఆ వృక్షపు గూటిలో ఒక పక్షిపిల్ల గలదు. ఆ పక్షిపిల్ల తల్లి ఎక్కడికో వెళ్ళితిరిగి రాలేకపోయనది. బహుశా అది మరణించినదో. లేదా మరేదైన కారణంతో రాలేకపోయెను. కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆ పక్షిపిల్లకు దాహం వేసెను. దాహం వలన అది తల్లడిల్లి పోయినది. చివరికి ఆ దప్పికను తట్టుకోలేక తన నోటిని తెరువసాగెను. ఆ పక్షిపిల్ల బాధను చూసిన దేవుడు వెంటనే తన దూతలతో మీరు ఆ పర్వతపు శిఖరంపై గల వృక్షముపు గూటిలోని ఆ పక్షిపిల్లకు నీరు అందునంత ఎత్తుకు చేరు విధముగా భూమిపై వర్షమును కురిపించుమని ఆదేశించెను. ఆ ఆదేశమును విన్న దైవదూతలు ఓ అల్లాహ్! అచటి వరకు నీరు చేరునంతగా వర్షింప జేసినచో ప్రపంచమంతయు మునిగిపోవునని వేడుకొనిరి.అందుకు అల్లాహ్ తాలా మరేమి పర్వాలేదు, నాదృష్టిలో ప్రపంచీకులకు ఈ పక్షిపిల్లకు ఉన్నంత ప్రాధాన్యత కూడ లేదని తెలిపెను.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 678-679)

వాస్తవానికి ఇదొక కథ. కాని సత్యము, సన్మార్గముపై లేని ప్రపంచమంతయు కలిసి కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ పక్షిపిల్లకు గల విలువకు సమానము కాదనే గుణపాఠము ఇందులో గలదు.

సత్యముపై నిలువవలెనని మనము ఈ కథతో గుణపాఠము నేర్చుకొందుము. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చెదము, తమలోని దుష్టత్వములను దూరము చేసుకొందుము, సత్కార్యములను కొనసాగించెదమని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినందున మనలను మనము పరిశీలించు కోవలయును. కాని కాలము గడుచుచున్న కొద్ది తమ స్థితిలో ప్రగతి బదులు క్షీణత వచ్చుచున్నచో, మన స్థితి దిగజారుచున్నచో మనము మన ఉద్ధేశముతో దూరము పోవుచున్నాము. అప్పుడు అల్లాహ్ తఆలా కూడ మనలను పట్టించుకోడు.

ప్రపంచ పరిస్థితులు నానాటికి ఏవిధముగా మారుచున్నవో మనకు తెలియనిది కాదు. అనేక దేశాలలో ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాలు పరస్పరం హక్కులను చెల్లించుకోవడం లేదు. అల్లకల్లోల స్థితులు గలవు. ఈ అల్లకల్లోల స్థితులు బహిర్గతం కాని దేశాలలో లేదా చాలా భయానక స్థితిలేని ప్రాంతాలలో కూడ ప్రజలు అల్లాహ్ నుండి దూరమైపోవుచు, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా అతనిని దూషించుచు, చెడుగా మాట్లాడుచు, అతనిని హేళన చేయుటకు ప్రయత్నించుచున్నారు. అచటి మురికి కూపంలో ఎంతగా మునిగిపోయారనగా, వ్యక్తిత్వంకు భిన్నమైన పనులకు కూడ చట్టబద్ధత కల్పించుతు వాటిని ఆచరింప జేయుచున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో చెడు పనులు చేయనివారే చట్టం దృష్టిలో దోషులు. ఈ భూకంపములు, తూఫాన్, అల్లర్లు, విపరీత వర్షములకు కారణము పాపములు అధికమగుటయే. ఇది కేవలం అల్లాహ్ తఆలా జారీ చేయుచున్న హెచ్చరిక మాత్రమే. అల్లాహ్ తఆలా హెచ్చరించుచున్నాడు. ప్రపంచమును చైతన్యపరచుట, తమను సంస్కరించుకొననిచో అల్లాహ్ తఆలా ప్రపంచములో ఘోర విపత్తును సృష్టించవచ్చునని తెలుపుట అహ్మదీయుల ప్రాధిమిక బాధ్యత. అల్లాహ్ తాలా ప్రపంచీకులకు తెలివిని ప్రసాధించుగాక!

నేడు మనము చూచుచున్న విషయాలలో ప్రధానమైన అంశం, ఎల్లప్పుడు చర్చకు వచ్చు విషయం ఏమనగా ప్రపంచములో తమ హక్కులను పొందుటకు మాత్రమే మాట్లాడుదురు. దానితో ఇతరులకు ఎంత నష్టము కలుగునో చూడరు. ఒక స్వచ్ఛమైన ముస్లిం ఇట్టి విషయంలో ఏవిధముగా నడుచుకొనవలయునో మార్గదర్శనంను సూచించు ఒక అద్భుత ఉదాహారణను మీముందు ప్రస్థావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించిరి: ఒక అనుచరుడు తన గుర్రమును మరోక అనుచరునికి విక్రయించుటకు తీసుకవచ్చెను. దాని వెల సుమారు రెండు వందలని తెలిపెను. అందుకు రెండవ అనుచరుడు నీవు తెలిపిన వెలకు నేను నీ గుర్రమును ఖరీదు చేయలేను, ఎందుకనగా నీ గుర్రము వెల నీవు చెప్పినదానికి రెండు రెట్లు అధికముగా ఉండుననెను. మరల బహుశా నీకు గుర్రము వెల తెలియదు కావచ్చును అనెను. అయినకూడ ఆ గుర్రపు యజమాని అంత పెద్దమొత్తంను తీసుకొనుటకు నిరాకరించెను. పైగా నా గుర్రము అంతపెద్ద మొత్తంనకు వెల చేయదని తెలసి నేను ఎలా తీసుకోగలనని తెలపెను. ఈ విధముగా వారిరువురిలో మాట మంతి కొనసాగుచుండెను. చివరికి మూడవ వ్యక్తి ద్వారా వెల నిర్ధారించుకొనిరి. ఆ ఇరువురు అనుచరులు అనుసరించినది నిజమైన ఇస్లాం భోధన. ప్రతి వ్యక్తి తన హక్కు తీసుకునే బదులు ఇతరుల హక్కులను చెల్లించు, స్థాపించుటకు ప్రయత్నించవలెనని ఇస్లాం ఆదేశించుచున్నది.( హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఈ కథను వినుపించుచున్న రోజులలో ధర్నాలు కొనసాగుచుండెను) ఏరోజున ఈ భోధనలపై అమలు జరుగునో ఆ రోజున ఈ దర్నాలన్నియు అంతమవును. కాని ఏవ్యక్తి అయిన తన హక్కును కొరుచున్నచో, అతను ఆ హక్కుకు అర్హుడైనచో దానిని నెరవేర్చడము అతి చిన్న సత్కార్యముగా భావించబడును. చాలా కాలం నుండి మనము ఇతరుల హక్కులను అనుభవించడం, వాటి నుండి ప్రయోజనం పొందడము అనునది ఇస్లామేతర భోధన. అంతేగాక ఇతరుల హక్కులను మనహక్కుగా భావించుకొను అలవాటు మనలో కలదు, కావున మనము ఇతరుల హక్కులను చెల్లించడం లేదు. (సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17. పుట 137) ఇది చాలా చెడు అలవాటు మరియు ఇస్లాం భోధనలకు విరుద్ధమైనది.

ఉదాహరణకు నేడు అభివృద్ధి చెందుచున్న దేశాలలో ఆలోచించకుండ ధర్నాలు చేయు అవకాశంను కల్పించడం జరిగినది. ఆ ధర్నాలకు హద్దులు కూడ నిర్ణయించలేదు. నేడు యు,కే వంటి దేశాలలో జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేయుచున్నారు. వీటివలన రోగులు కలత చెందుచున్నారు. తమ హక్కులను నెరవేర్చుకునే ప్రయత్నంలో వైద్యం చేయకుండానే రోగుల హక్కులను కాల రాయడమే గాక, వారి జీవితాలతో ఆడుకొనుచున్నారు. ఈ సారి సాగిన జపాన్ పర్యటనలో చాలా మంచి స్వభావికులైన ఒక క్రైస్తవ పాద్రి శాంతికి అసలు నిర్వచనమేమిటి ? దానిని ఎలా స్థాపించగలము?. శాంతికి అసలు నిర్వచనమేమిటో నేటి వరకు నాకు సరియైన సమాధానము లభించలేదు, అని ప్రశ్నించిన విషయం నాకు గుర్తున్నది. నేనింతకు ముందే దీని సమాధనమును ఇచ్చితిని. ఈ విషయంలో "తాము కోరుకొనునదే ఇతరులకు కోరుకొనుమని " ఇస్లాం తెలుపుచున్నదని, అలా చేసినప్పుడు ఒకరు మరొకరి హక్కులను స్థాపించిన వారగుదురు. హక్కులను స్థాపించినప్పుడు శాంతి ఏర్పడును. పరస్పరము శాంతి సందేశము కూడ పంపువారగుదురని నేను వారికి సమాదానం ఇచ్చితిని. అప్పుడు ఆ ఫాద్రి ఈ నిర్వచనమును నేను మొదటి సారి విన్నాను. నాకు చాలా నచ్చినదని తెలిపెను.

కావున నేడు ఇస్లాం మాత్రమే వ్యవహారము లన్నింటికి సరైన మార్గమును సూచించును. కాని దానిని ఆచరణాత్మకంగా చూపకుండ ప్రపంచమును మనవైపు

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మరల్చుకోలేము. మనము ఇతరుల హక్కులను తీసుకోవడంను వీడడమే గాకుండ శాంతిని స్థాపించుటకు మనము మన హక్కులను కూడ త్యాగము చేయవలసి వచ్చినచో త్యాగము చేసినప్పుడే శాంతి స్థాపితమగును. మన హక్కులను వీడడంలో మనకు ఎలాంటి నష్టము కలుగదు. ఎందుకనగా ఒక సమాజంలో ఇరువైపుల నుండి పరస్పరం హక్కులను చెల్లించుటకు ప్రయత్నములు కొనసాగుచున్నచో ఒకవేళ రెండవ వ్యక్తి విశ్వాసుడైనచో అతడు ఏనాడు అన్యాయంగా ఇతరుల హక్కులను ఆశించడు. ఎప్పుడైతే ఈ మార్పు సంభవించునో అప్పుడు ఇతరుల హక్కులను ఏ ఒక్కరు ఆశించరు. కాని బాధ కరమైన విషయం ఏమిటనగా కొన్ని సార్లు మన జమాఅత్ లోని వారు కూడ తమ సోదరుల హక్కులను హరించివేసినట్లు లేదా తమ బంధువుల హక్కులను హరించివేసినట్లు మన ఖజాలో కూడ పిర్యాదులు అందుచున్నాయి. ఒకవేళ మనము ఈ ఇస్లాం భోధనలపై ఆచరించినచో ఖజాలోని అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభించును.

తగాదాలను రూపుమాపడం కొరకు ఇస్లాం భోధనలు మనకు ఏమి నేర్పుచున్నవి, మరియు అనుచరుల నడవడిక ఏవిధముగా నున్నదని మనము చూసినచో మనకు హదీసుల ద్వారా అనేక విషయములు తెలియును. ఒకసారి హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మరియు ఇమామ్ హుస్సైన్ (ర.అ) మధ్య ఏదో తగాద తలెత్తెను. సోదరుల మధ్య అప్పుడప్పుడు చిన్న చిన్న తగాదలు జరుగుతుంటాయి. వాధనలు జరుగుతుంటాయి. హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) వ్యక్తిత్వం చాలా సున్నితమైనది, నెమ్మదస్తులు, కాని హజ్రత్ ఇమామ్ హుస్సైన్ (ర.అ) వ్యక్తిత్వం ఉద్రేకమైనది, వారి మధ్య జగడం జరిగిన సందర్భములో హజ్రత్ ఇమామ్ హుస్సైన్ అధికంగా కఠినత్వంను ప్రదర్శించిరి. అయిన కూడ హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) సహనంను, ఓర్పును వహించిరి. ఆ తగాద సమయంలో ఇతర అనుచరులు కూడ అచట ఉండిరి. తగాద ముగిసిన తదుపరి రోజు హజ్రత్ ఇమామ్ హసన్ ( ర.అ) తొందర తొందరగా ఎటో వెళ్ళు చుండగా ఒక వ్యక్తి చూసి మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారని వారిని అడిగెను. అప్పుడు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) నేను హుస్సైన్‌ను క్షమాపణలు అడుగుటకు వెళ్ళుచున్నాని తెల్పిరి. అందుకు ఆ వ్యక్తి నీవు క్షమాపణ అడగడం ఏమిటి? నిన్న తగాద జరుగుచున్న సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను, అంతేగాక హుస్సైన్‌యే మీతో కఠనంగా వ్యవహరించడాన్ని మేమందరం చూసినాము. కావున వారే మిమ్ములను క్షమాపణ అడుగవలయును. మీరు వారిని క్షమాపణ అడుగకూడదనెను. అందుకు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మీరు చెప్పినది కూడ నిజమే కాని ఎప్పుడైన ఇరువురు వ్యక్తులు తగువులాడుకున్న పిదప వారిరువురిలో ఏవరైతే ముందుగా సందిచేసుకొనునో వారు రెండొ వ్యక్తి కన్న 500 సంవత్సరములు ముందుగా స్వర్గములో ప్రవేశించెదరని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు నాకు ఒక అనుచరుడు వివరించెను. కావున ఈ విషయమును వినడంతోనే నా హృదయంలో కల్గిన ఆలోచన ఏమనగా నేను నిన్న హజ్రత్ హుస్సైన్ నుండి కఠినత్వంను సహించినాను, అంతేగాక వారు నాతో దుర్భషలాడిరి. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ హుస్సైన్ క్షమించమని నావద్దకు వచ్చినచో, వారే ముందుగా సంది కుదుర్చుకున్నచో, నేను ఇరు లోకములలో నష్టపోవుదును. ఈ లోకములో కూడ నేను కఠినత్వంను సహించాను, పరలోకములో కూడ వెనుకంజలో ఉండెదను. అందుకే నేను తీసుకున్న నిర్ణయము ఏమనగా నాపై కఠినత్వం ప్రదర్శించినచో ప్రదర్శించని, కాని నేను ఇప్పుడు వారికన్న ముందే క్షమాపణ కోరుకొని వారికన్న 500 సంవత్సరములు ముందుగానే స్వర్గములో ప్రవేశించ దలుచుకున్నాను. అందుకే నేను వడి వడిగా క్షమాపణ కొరుటకు వెళ్ళు చున్నాని సమాధానం ఇచ్చిరి.

( సేకరణ: అల్ ఫజల్ మే23,1944, పుట 4. కాలం 2-3, సంపుటి 32, సంఖ్య 119) ఈ ఇస్లాం భోధనలను మనము ఆచరించుటకు ప్రయత్నించ వలెయును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి వద్ద వినిన మరోక వినోద కథను వినిపించుతు హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ (ర.అ) ఇలా తెల్పిరి: బహుశా ఇది హరీరి (ఇది ఒక అరభి పుస్తకము పేరు) లోని కథ, ఒక అతిథి స్నానము చేయుటకు ఒక స్నానవాటిక వద్దకు వెళ్ళను, ఆ స్నానవాటిక యజమాని దాని చుట్టు సేవకులను నియమించెను. కొన్ని దేశాలలో స్నాన వాటికలు ఉండును, వాటికి సేవకులను నియమించెదరు, వారు అతిథులకు స్నానములు చేయించెదరు, శరీరమునకు మెరుగులు పెట్టెదరు. అనుకోకుండ ఒక రోజు ఒక అతిథి వచ్చెను, కాని ఆ సమయంలో యజమాని లేకుండెను. ఆ అతిథి స్నానము చేయుటకు స్నానవాటిక లో ప్రవేశించగానే సేవకులందరు వచ్చి ఆ అతిథిని అతుకుపోయిరి. సాధారణంగా తలను సునాయసంగా రుద్దవచ్చును, కావున అందరు తలను పట్టుకొనిరి, వారిలో ఒకరు ఇది నా తల అని అనగా, మరొకరు ఇది నా తల అని అనుకొనసాగిరి. వారి ఈ మంతనాలు పెరిగి ఘర్షణకు దారి తీసెను. చివరికి పరస్పరం కత్తులతో గాయ పర్చుకొనిరి. కలకలము రేగటంతో పోలిసులు రంగ ప్రవేశం చేసిరి. సమస్యను కోర్టుకు తీసుకవెళ్ళిరి, కోర్టులో కూడ ఒక సేవకుడు ఇది నా తలయే అని వాదించగా మరొక సేవకుడు ఇది నా తలయే అని వాదించెను, చివరికి న్యాయ మూర్తి స్నానము చేయు అతిథిని అడుగగా ఆ అతిథి అయ్యో! వీరివురికి తలలేదు, వీరు మూర్ఖులు, వీరి మాటలకు నాకు ఎలాంటి ఆశ్చర్యం కలుగడం లేదు, కాని మీరు కూడ ఈ తల ఏవరిదని అడుగుచున్నందుకే నాకు ఆశ్చర్యము కలుగుతున్నది. వాస్తవానికి ఈ తల అతనిది కాదు, ఇతనిది కాదు, కేవలం అది నా తల మాత్రమే.

ప్రపంచపు తగాదలన్నియు ఈ విధముగ మూర్ఖంగానే ఉండునని తెల్పడం కొరకే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఈ వినోద కథను వినిపించిరి. ఇది నాది, అది నీది, సేవకులకు ఏమియు ఉండదు. ఒక స్వచ్ఛమైన ముసల్మాను లక్షణం గూర్చి ఇచట పెర్కొనడం జరిగినది. ఎప్పుడైతే తనకు తాను నేను దైవ దాసున్ని అని ఒక వ్యక్తి ప్రకటించు కొన్నప్పుడు అప్పుడు అతనికి తనదంటు ఏమియు ఉండదని దాని అర్థం. స్వచ్ఛమైన దైవదాసుడు ఏనాడు ఇది నీది, అది నాది అని సంభాషించడు. అతడు దైవ దాసుడు, ఎప్పుడైతే అతడు దైవ దాసుడనని తెలుపుకొనునో, అనాటి నుండి అతనిదంటు ఏమియు యుండదు, అంతా దైవమునకు చెందినదై యుండును. స్వచ్ఛమైన విశ్వాసుడిగా మార్పు చెందిన తరువాత ప్రతి ఒక్కటి దైవానిదే అని సంభాషించును. ఈ స్థాయికి చేరుకున్న తరువాత నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తదు అనే కోణంలో ఈ సంఘటనను వినిపించడం జరిగినది.

హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించి చూడుము. అందులో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంనకు "అబ్దుల్లాహ్" దైవ దాసుడనే నామకరణం చేయడమైనది. " లమ్మా ఖామా అబ్దుల్లాహ్" అనగా మనము దేవుని దాసులమైనప్పుడు మనదంటు ఏమియు ఉండదు. సర్వస్వమంతయు దేవునికే చెందినది. అందువలనే పవిత్ర ఖుర్ఆన్‌లో మేము విశ్వాసుల నుండి ధనము, ప్రాణమును తీసుకొందుము అని విపులీకరించి తెలుపడమైనది. బందు మిత్రులు, స్నేహితులందరు ప్రాణపు కోవలోకే వచ్చును. మిగిలిన సంపధంతయు ధనపు కోవలోకి వచ్చును. మానవుడు ఈ రెండింటికే యజమానిగా ఉండును. కాని విశ్వాసుల నుండి ఈ రెండింటినే మేము తీసుకొన్నామని అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో తెలుపుచున్నాడు. మేము వారి ప్రాణమును కూడ తీసుకున్నాము, వారి ధనమును కూడ తీసుకున్నాము. మీరు ఇది నాది, అది నీది అని తగువులాడు కోకూడదని మేము వాటిని తీసుకున్నామని, మీరు తగువులాడు కోకూడదని దాని భావం. ఇచట నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తకూడదు. నీవు నీ గమ్యస్థానంను చేరుకొనుటకు ప్రయత్నమును కొనసాగించుము. అతనిని ఎందుకు అధ్యక్షున్ని చేశారనే ప్రశ్నలను వదిలి వేయము. ( ఇచట ఎన్నికల అంశం, అధికారుల అంశంలు వచ్చినవి, మరికొందరు మీరు అతనిని నమాజ్ చేయించుటకు ఎందుకు నియమించారు, మేము వారి వెనుక నమాజ్ సలుపము అని తగువులాడెదరు.) మరికొందరు అతనిని ఎందుకు అధ్యక్షులుగా నియమించారు. ఇతనిని ఎందుకు నియమించలేదని, లేదా ఎప్పటి వరకైతే మీరు ఫలాన వ్యక్తిని ఇమాముస్సలాత్‌గా నియమించరో అప్పటి వరకు మేము అతని వెనుక నమాజ్ సలుపము అని అంటూ ఉంటారు.

( సేకరణ: ఖత్బాతే మహమూద్ సంపుటి 16, పుట 270-271)

ఈ విషయాలన్నియు కేవలం ఆలకించడం కొసం కాదు. మరికొందరు బహుశా ఇలాంటి వారందరు హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ (ర.అ) కాలంలో ఉండేవారని భావించుకొందురు. కాని నేడు కూడ ఇలాంటి పిర్యాదులు అందుచున్నాయి. వారి కాలంలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి అనుచరవర్గం ఒకటి ఉండేది. అట్టి జగడపు స్వభావం గలవారిని సంస్కరించేవారు. కాని మనము ప్రవక్తృత్వ కాలము నుండి దూరము పోవుచున్నాము. ఇక ముందు కూడ దూరము వెళ్లెదము. కావున ఈ కాలంలోనే మనము ఇటువైపు దృష్టిని సారించవలయును. మనము చాలా జాగ్రతలను తీసుకొనవలయునని గతంలో కూడ నేను సూచించినాను. మనము ఏవిధముగా దైవ దాసుని హక్కును చెల్లించగలమో, మనము ఏవిధముగా మన అహంకారము, మొండితనమును వీడగలమో, మరియు మనము ఏవిధముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నములను కొనసాగించగలమో అవగాహన కల్పించు ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరం గతంలో కన్న నేడే అధికంగా గలదు. ఎన్నికల సమయంలో కూడ ఇలాంటి సమస్యలు తెలెత్తును. కొన్ని సందర్భాలలో అధిక ఓట్లు పొందిన వ్యక్తికి బదులు ఇతరులను నియమించినచో ఇలాంటి సమస్యలు అధికమై లేఖలు వ్రాస్తూ ఉంటారు. ఈ సం॥ కూడ ఎన్నికల సంవత్సరము. జమాఅత్ పరంగా ఈ సం॥ ఎన్నికలు జరుగును. కావున ఈ విధమైన స్వభావం గలవారు తమ

ఆలోచనలను సంస్కరించుకోవలసిన అవసరమున్నది. దు:ఆ చేసిన తరువాత సంబంధ భాంధవ్యాలను, బంధు ప్రీతిని వీడి తమ ఓటు హక్కును సరియైన విధానంలో ఉపయోగించు కొనవలయును, ఓటు ద్వారా తమ అభిప్రాయంను తెలుపవలెయును. అనంతరం వెలువడిన తీర్పును ఆమోదించవలెయును. తమ వ్యక్తిగత విషయములను పూర్తిగా వీడి ఓటు వేయవలెను. ఉపశాఖలలో కూడ ఇలాంటి సమస్యలు తలెత్తుచున్నవి. రెండు మూడు రోజుల క్రితం ఒక దేశంలో మహిళ మండలికి సంబంధించిన ఎన్నికలు జరిగినవి. ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించినారు, ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించలేదని, ఆమె ఇటువంటిది, అటు వంటిదని నాకు ఒక లేఖ వచ్చినది. కావున ఇటువంటి మూర్ఖత్వపు ఆలోచనల నుండి దూరముండవలెను. ఎవరిని నియమించిన, ఎంత కాలము కొరకు నియమించినా అప్పటి వరకు వారికి పూర్తిగా సహకారమందించవలెను.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరొక విషయమును ఇట్లు ప్రస్తావించిరి. ఆ విషయం ఏమనగా విశ్వాసులు దృఢ సంకల్పముతో ప్రయత్నించి, దానిని చివరి వరకు చేర్చవలెను. పూర్తిగా ఇతరులపై ఆధారపడే బదులు అధికారులైనను, పదవి దారులైనను కేవలము తమ సిబ్బందిపై ఆధార పడకూడ స్వయముగా పర్యవేక్షించవలెను. అగుటకు ప్రయత్నించవలెను. అప్పుడే సరియైన రీతిలో పని పూర్తి అగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథనమును హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి. ఒక ధనవంతునికి ఒక ధర్మసత్రం ఉండేది. ప్రతి రోజు ఆ సత్రం నుండి అనేక సంఖ్యలో అన్నార్తులు భోజనం చేసేవారు. కాని నియమావళిని సరిగా పాటించనందున అచట అస్తవ్యస్థత అధికంగా ఉండేది. అతను ధనవంతుడైనను అతనిలో పర్యవేక్షణ దక్షత లేకుండెను. పర్యవేక్షణ వైపు శ్రద్ధకూడ లేకుండెను. సేవకులందరు కృతఘ్నులు, కుటిల స్వభావం గలవారు. సరుకులు తెచ్చు వారిలో కొందరు అధిక ధరలకు తక్కువ సరుకులు తెచ్చేవారు. మరికొందరు వంటవారు వాటిలో నుండి కొంత సరుకును తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. వంటలు వడ్డించేవారిలో కొందరు తామే స్వయంగా భుజించేవారు , మరియు తమ బంధు మిత్రులకు కూడ వడ్డించేవారు. మరికొంత భోజనంను వారు అటు ఇటు చేసి వృధా చేసేవారు. అదే విధముగా గోధాముకు చెందినవారు గోధాముల ద్వారాలను రాత్రి వేళలో కూడ తెరచి ఉంచేవారు. అందుకే రాత్రి వేళలో కుక్కలు, నక్కలు వచ్చి గోధాములోని సరుకులు తినేవి, వృధా చేసేవి. ఫలితంగా ఆ ధనవంతుడు చాలా అప్పుల పాలైనాడు. 20 సంవత్సరముల అస్తవ్యస్థత తరువాత మీరు అప్పుల భారిన పడినారని వారికి తెలుపడం జరిగినది. ఆ ధనవంతునిలో దాతృత్వము ఉన్నందున అతడు ఆ ధర్మ సత్రంను మూసివేయుటకు వెనుకంజ వేసెను. కాని అప్పులను చెల్లించవలెననే తపన కూడ వారిలో ఉండెను. అందుకొరకు అతను తన మిత్రులందరిని సమావేశపర్చి నేను ఈ విధముగా అప్పుల భారిన పడినాను . నా దోషాన్ని ఏ ఒక్కరు కూడ చూపలేదు, నాకు సలహాలు ఇవ్వలేదని విచారం వ్యక్తపర్చెను. అందుకు అతని మిత్రులు గోధాముకు తలుపులు లేనందున రాత్రింభవళ్ళు కుక్కలు, నక్కలు వచ్చి సరుకులను వృధా చేసేవి, కావున వెంటనే తలుపులు భిగించినచో సరకులను కాపాడు కోవచ్చునని సలహానిచ్చిరి. అప్పుడు ఆ ధనికుడు తలుపులు భిగించమని ఆదేశించగా తలుపులు భిగించడమైనది. కథలలో ఇది ఒక కథ, కావున కథలలో కుక్కలు, నక్కలు ఇతర జంతువులన్నియు మాట్లాడుతుంటాయి. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తన ప్రస్థావనను కొనసాగించుతు మరల ఇలా తెల్పిరి: రాత్రి వేళలో కుక్కలు. నక్కలు తమ అలవాటు ప్రకారం గోధాముకు చేరుకొనగా, గోధాముకు తలుపులు భిగించి ఉండడంను చూసి గోల చేయడం ప్రారంభించాయి. వారి గోలకు ఒక వృద్ధ నక్క లేదా కుక్క అచటికి చేరుకొని మీరెందుకు గోల చేయుచున్నరని అడుగగా, మిగిలిన జంతువులన్నియు గోధామునకు తలుపులు భిగించినారు, మన ప్రాంత కుక్కలు, నక్కలన్నియు ఈ గోధాము నుండే తమ తమ ఆకలిని తీర్చుకొనేవి, ఇప్పుడు మేము ఎక్కడి నుండి మా ఆకలిని తీర్చుకొనవలెనని తమ గోడును వెల్లబుచ్చెను. అందుకు ఆ వృద్ధ జంతువు మీరు అనవసరంగా భయపడుచు, గోల చేయుచు సమయాన్ని వృధా చేయుచున్నారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

20 సంవత్సరముల నుండి తన ధనాన్ని కొల్లగొట్టుచున్న నిమ్మకు నీరెత్తనట్లుగా కూర్చోనియున్న ఆ వ్యక్తి గోధాముకు తలుపులు భిగించగానే వాటిని మూసివేయుచున్నారా? లేదా అని చూసుకొగలడా, కావున మీరు అధైర్య పడకుము అని వారికి నచ్చజెప్పెను.

ఇది కథయే అయినను ఇందులో "ఒకవేళ ఇలా చేసినచో" లేదా ఇలా "చేసినచో" ల మధ్యగల వ్యత్యాసమును మనకు తెలుపుచున్నది. కుక్కలు, నక్కలు ఒక వేళతాను తలుపులు మూసివేసినచో మనము ఎక్కడి నుండి మన ఆకలిని తీర్చుకొందుమని గోల చేయుచుండగా, ఆ అనుభవం గల వృద్ధ జంతువు ఆ వ్యక్తి అనగా ఆ ధనికుడు అలా చేయలేడు, అటు వైపు అతను శ్రద్ధ చూపలేడని, మీరు అనవసరంగా కంగారు పడవద్దని వాటిని నచ్చజెప్పడం జరుగుచున్నది. ఈ కథను తెలుపుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యులు ఆశించనిచో ఏమియు జరగదు. కాని వారు ఆశించినచో పెద్ద పెద్ద కష్టతరమైన పనులు కూడ కొన్ని రోజులలో పూర్తి చేయుదురు.

మరల హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) వారి బాల్యంలో విినిన కథలలో ప్రసిద్ధి చెందిన కథ అలా ఉద్దిన్ అద్భుత దీపం కథ అని, దానిని ఈ విధముగా తెల్పిరి: అలా ఉద్దిన్ ఒక బీధవ్యక్తి, అతనికి ఒక దీపం దొరికినది. అతను ఆ దీపంను రాసిన ప్రతిసారి ఒక భూతం ప్రత్యక్షమయ్యేది, ( ఈ కథ పిల్లల కొరకు కల్పించబడినది) ఆ భూతంనకు ఏ పని చెప్పిన అది క్షణాలలో ఆ పనిని చేసిపెట్టేది. ఉదాహరణకు ఆ భూతంను ఏదైన భవన నిర్మాణం చేయమని ఆదేశించినచో మనము చూస్తుండగానే అది భవనాన్ని నిర్మించేది. బాల్యంలో మేము అలా ఉద్దిన్ దీపంను నిజమైన అద్భుత శక్తులు గల దీపంగా భావించేవారము. అప్పుడు మాకు ఇంతటి జ్ఞానం లేకుండెను. కాని యవ్వనంలోకి అడుగుపెట్టగానే అది కేవలం కల్పితమైనదని, అది ఒక ఊహా భరితమైనదని భావించితిమి. దానిని కేవలం ఒక కథగానే చెప్పుకొంటిమి. కాని వృద్ధాప్యంలోకి వచ్చినప్పుడు ఆ దీపం నిజంగా ఉన్నట్లు అనిపించుతుంది, ( వృద్ధాప్యంలోకి రాగానే ఆ దీపం నిజంగా ఉండే ఉంటుందని హజ్రత్ ముస్లెహ్ మౌవూద్( ర.అ) తెలుపడం వలన ఇక్కడ కూర్చున్న వారు ఆశ్చర్యపోతున్నట్లు ఉన్నారు) అలా ఉద్దిన్ దీపం తప్పక ఉన్నది. కాని అది నూనెతో వెలుగు దీపం కాదు, అది కేవలం దృఢ సంకల్పముతో వెలుగు దీపం. వాస్తవానికి దృఢ సంకల్పం, పట్టుదల అనేవి దేవుని సుగుణాలలోనివి, కావున అల్లాహ్ తాలా ఏవరికైతే ఆ సుగుణాలను దీపంగా ప్రసాధించునో, వారు ఆ దీపంను కుదిపెదరు. ఎలాగైతే అల్లాహ్ తాలా "కున్" అనగానే అది తన పనిని తాను చేసుకుంటు పోతుందో, అలాగే అతనిని అనుసరించుచు, అతను నిర్దేశించిన సూత్రాలను పాటించుచు, అతని ఆజ్ఞాలను శిరసావహించుచు, ( ఇవన్నియు నిబంధనలు) అతనిని వేడుకొనుచు, అతని సహాయంను ఆర్జించుచు, ఏ మానవుడైన "కున్" అని ఆదేశించినచో అది ఖచ్చితంగా నెరవేరును. మొత్తమునకు బాల్యంలో అలా ఉద్దిన్ దీపం కథకు అభిమానుల మైనాము, యుక్త వయస్సులో మా ఆలోచనలు తారుమారైనావి, కాని వృద్ధాప్యంలో చాలా అనుభవం తరువాత అలా ఉద్దిన్ దీపం కథ నిజమైనదని విశ్వసించినాము. కాని దీనిని కేవలం ఒక ఉదాహారణ రూపంలో పేర్కొనడమైనది. అంతేగాని ఇక్కడ దీపం అనగా రాగితో తయారు చేసిన దీపం కాదు. అది ఇచట దృఢ సంకల్పము మరియు పట్టుదలతో కూడిన దీపం. దానిని కుదిపినప్పుడు ఎంత పెద్ద పని అయిన కూడ క్షణాలలో జరుగుతుంది.

( సేకరణ: అల్ ఫజల్ , జనవరి 24, 1926 పుట 2-3, సంపుటి 51/16 సంచిక 20)

కావున మనలోని ప్రతి ఒక్కరు కేవలం ఆశించినచో వరకే ఉండకుండా ఆశించుట వరకు చేరవలెను. ఆశించడంతో పాటు తమ శక్తి సామార్ధ్యములన్నింటిని గొట్టుకొని ఆ పనిని చేయవలెను, మరియు అల్లాహ్ తఆలాతో సహాయము ఆర్జించవలెను. కొందరు ఆశించే వారుందురు కాని కొన్ని సందర్భాలలో వారు ఆశించినా కూడ వారి పనులు పూర్తి కాజాలవు. అందుకు గల కారణం వారు మనస్ఫూర్తిగా కోరుకోకపోవడమే. అదియే గాక పైన పేర్కొనిన శక్తి సామార్ధ్యములన్నియు వారిలో ఉండవు. దృఢ సంకల్పం ఉండదు. ధైర్యం ఉండదు. శ్రమించలేరు. కేవలం మనసులోనే ఆశించుచు ఉంటారు.

ప్రత్యేకముగా నేను చూచిన దేమనగా నా వద్దకు చాలా మంది వచ్చి మేము నమాజులను క్రమం తప్పకుండా చదవాలని కోరినా చదవలేక పోవుచున్నాము, మా కొరకు దుఆ చేయగలరని అందురు. ఇతర పనులు కోరగానే చేయుదురు. కాని నమాజ్‌ను హృదయ పూర్వకముగా ఆశించరు. పూర్తి సామర్ధ్యములను వినియోగించరు. అల్లాహ్ తఆలాతో సహాయము కోరరు. అందుకే నమాజులు అలవాటు పడవు. ఇటువంటివారు ఆశించుట కూడ ఆశించకపోవడంతో సమానమే. మానవుడు కోరినా చేయలేకపోవడం అసంభవం. వాస్తవానికి నమాజ్ వారి కొరకు ఒక అదనపు విషయము. ప్రపంచ పనికి

మొదటి ప్రాధాన్యతను ఇత్తురు. ఇదొక తప్పుడు పద్ధతి. అందుకే దీనిని ఆచరించరు. మానవుడు కోరినా, గట్టి నిర్ణయము తీసుకున్నా, ధృఢ సంకల్పము చేసినా ఆ పని కాకపోవడం అసాధ్యము. ఇవి అలసత్వములు, నిర్లక్ష్యములు. అనవసరముగా దానికి ఆశ అను పేరు ఇచ్చెదరు.

మరో కథను వినిపించడానికి ముందు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తమ బాల్యపు ఒక ఘటణను తెలిపిరి: మేము బాల్యంలో ఒక కథను వినేవారము, ఆ కథను విని మేము నవ్వుకునేవారము, వాస్తవానికి అది నవ్వడంకు బదులు రోదించుటకు తయారు చేయడమైనది. ఆ కథలో నేటి ముసల్మానుల దీనస్థితిని పేర్కొనడం జరిగినది. కాని ఆ కథను తయారు చేసిన వారు కేవలం సూచన ప్రాయంగానే ముసల్మానుల దీనస్థితిని తెలుపడమైనది. తద్వారా మౌల్వీలు అతనిని వెంబడించకూడదని ఆ వ్యక్తి తలిచెను. ( ఒకవేళ ఏవరైన అహ్మది కూడ ఈ విధముగా ప్రవర్తించుచున్నచో వారు సంస్కరించు కొనవలెను) ఆ కథ ఏమిటనగా ఒక పని మనిషి సహేరి సమయంలో క్రమం తప్పకుండ నిద్ర లేచేది. కాని ఉపవాసం మాత్రం ఉండేది కాదు. బహుశా తమకు పనిలో సహాకరించుటకు నిద్రలేచుచున్నదని యజమానురాలు భావించినది. కాని ఆమే ఉపవాసం ఉండడం లేనందున అనవసరంగా ఆమేను ఎందుకు ఇబ్బందికి గురి చేయాలి, ఆ సమయపు పనిని నేనే స్వయంగా చేసుకొందునని ఆలోచించినది. కావున రెండు మూడు రోజుల తరువాత యజమానురాలు ఆ పని మనిషితో అమ్మాయి సహేరి సమయంలో నీవు మేల్కొవలసిన అవసరం లేదు. ఆ సమయపు పనిని మేమే స్వయంగా చేసుకొందుము, నీవు ఆ సమయంలో కష్టపడకుము అని తెలుపెను. ఈ విషయం వినిన వెంటనే ఆ పని మనిషి చాలా ఆశ్చర్యముతో తన యజమానిరాలు వైపు చూస్తు మీరు నాతో ఏమి అంటున్నారు. ఓ యజమానురాలా! నేను నమాజ్ చేయడంలేదు. ఉపవాసం ఉండడం లేదు. ఒకవేళ కనీసం నేను సహేరి కూడ భుజించనిచో నేను మార్గ భ్రష్టురాలిని అవుతానని చెప్పెను. వాస్తవానికి ముసల్మానుల దీనస్థితిని ఈ విధముగా చూపడం జరిగినది. ( లేదా ఇది నమాజ్ చేయనివారి దీనస్థితిని తలపించును) హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఇతర పదాలలో ముసల్మానులను అబ్బాయిలు మీకు జుమతుల్ విదాతో ఏమి ప్రయేజనం, ఎందుకు మీపై భారంను వేసుకొనుచున్నారు, మిగిలిన జుమా నమాజులు చదువరు కావున ఈ జుమతుల్ విదా చదవకండిరా! అని అదేశించినచో, వారు ఆశ్చర్యముతో మీ ముఖములను చూస్తు ఇట్లనెదరు. సోదరా! మీరు ఏమి అంటున్నారు. ప్రతి రోజు నమాజుల కొరకు నేను మస్జిద్‌కు రావడం లేదు, ఉపవాసములు ఉండడం లేదు, ఒకవేళ జుమతుల్ విదా కూడ నేను చదువనిచో నేను మార్గభ్రష్టున్ని కాగలను. కావున కేవలం ఒక సమయపు నమాజ్ కొరకు మస్జిద్‌కు విచ్చేసి భాధ్యతలన్నియు పూర్తి అయినాయి అనుకోవడం కూడ వినోధ భరితమైన చర్యయే అగును,

( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 438–439)

కావున ఏవరైతే నమాజ్‌లు క్రమంగా సలుపుటకు శ్రద్దను కనబర్చరో వారందరు ఈ కోవకే చెందిన వారగుదురు. ఐదు పర్యాయములు నమాజ్ సలుపుట ప్రతి యువ, వివేకం కల్గిన ముసల్మానులపై విధిగావించ బడినది. పురుషులు మస్జిద్‌లో సామూహికంగా సలుపుటకు ఆదేశం గలదు. అందుకొరకు సదుపాయములు ఏర్పాటు చేసుకొనవలెను. అలా కానిచో మీరు వివేకులు కాదని ఒప్పుకొండి, లేదా మేము అవివేకులమని చెప్పుకోవడం మంచిది. ఈ రెండూ కాని పక్షములో సామూహిక ప్రార్ధనల కొరకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి.

మరొక కథనమును తెలుపుచు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మేము స్వయముగా విన్నాము. ( వారి రచనలలో కూడ ఇది కలదు) ఒక రాజు లేదా ఒక అధికారి ఎక్కడికైనా వెళ్ళినప్పుడు అతని రక్షకుడు కూడ వెంట వెళ్ళును. వారివెంట యున్న వారికి లోనికి వెళ్ళుటకు అనుమతి తీసుకోవలసిన అవసరముండదు. నేడు కూడ చూడుము. మంత్రులు, ఇతరులు వస్తుంటారు. వారి ప్రోటోకాల్ అధికారులు లేదా రక్షకులు కూడ వారితో వెళ్ళుచు ఉంటారు. వారు కూడ వెంట వచ్చువారి కొరకు అనుమతి తీసుకోరు. ఉదాహారణకు ఒకవేళ వైస్రాయి గవర్నర్లను ఆహ్వానించినచో ( ఆ కాలంలో భారతదేశము మరియు పాకిస్తాన్ కలిసి ఉన్న సమయంలో ఆంగ్లేయులు అధికారంలో ఉండగా వైస్రాయి అనే అధికారి ఉండేవాడు) గవర్నర్ల రక్షకులు, మరియు వారి ఉద్యోగులందరు ఏలాంటి ఆహ్వానం లేకున్నను ఆ పార్టిలో పాల్గొందురు. అదేవిధముగా మీ స్థాయి ఎంత చిన్నదైనను, మీరు దేవదూతలతో సంబంధములు ఏర్పరచుకొన్నచో వారెక్కడికి పోయినను మీరక్కడికి పోవుదురు. (అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పడినచో అతని దేవదూతలతో సంబంధము ఏర్పడును.) మీరు వారి రక్షకులలో, సేవకులలో చేరుదురు. వారు ప్రజల హృదయములు, మేదస్సులలో ప్రవేశించినచో మీరు ప్రవేశింతురు. అల్లాహ్ తఆలా మీ కొరకు ఏర్పరచిన ఈ గొప్ప శక్తిని అర్థము చేసుకొనుము. మీ ఆధ్యాత్మిక శక్తితో ఇది ముడిపడియున్నది. దానిని ధృఢపరచుటకు మీరు దేవదూతలతో అధిక సంబంధములు ఏర్పరచుకొనుము. తద్వారా మీరు ప్రజల హృదయముల వరకు చేరుదురు. ఒకవేళ మీరు ప్రజల హృదయముల వరకు చేరినచో ముసుగులన్ని దూరమగును. అల్లాహ్ తఆలా కాంతి ఎక్కడెక్కడికి చేరునో అక్కడక్కడికి మీరు కూడ చేరెదరు.

హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) జల్సాలో పాల్గొనుటకు వచ్చిన వారితో ఇలా ఉపదేశించిరి: మీరు మీ భాధ్యతలను గుర్తించుకోండి, ఏ ఉత్సాహంతో మీరు ఇక్కడికి చేరుకున్నారో అదే ఉత్సాహంతో మీ భాధ్యతను నెరవేర్చుటకు ప్రయత్నిం చుము. మల్లయుద్ధము తిలకించుటకు వచ్చినవారి వలె మీరు వచ్చినట్లు కాకుండ అల్లాహ్ తాలాతో సంబంధమును ఏర్పర్చుకొనుము. అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పర్చుకొన్నచో అతని దూతలతో సంబంధమును ఏర్పడును. ప్రజల మేదస్సులో ఆధ్యాత్మికత తన ప్రభావంను చూపినప్పుడు మీ కార్యములు కూడ దైవదూతలు చేస్తూ ఉంటాయి. ఎక్కడి వరకు అవి చేరునో అక్కడి వరకు మీ పేరును వ్యాపింపజేయును. ఎందుకనగా మీ సంకల్పం పవిత్రమైనది. మీ ఆధ్యాత్మికత వృద్ధి చెందుచున్నది. మీరు అల్లాహ్ కొరకు పనులు చేయుచున్నారు.

( సేకరణ: అల్ ఫజల్ జనవరి9, 1955 పుట 3, సంపుటి 9/44 సంచిక 8)

కావున ఈ ప్రాథిమిక సూత్రాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. జల్స లేదా ఇజ్తిమా సందర్భమున ఒక్క చోటకు చేరినప్పుడు, ఆధ్యాత్మికత ప్రగతి కొరకు సమావేశమైనప్పుడు దానిని పొందుటకు కృషి చేయవలెను. తమ సమావేశములను తాత్కాలిక ఆధ్యాత్మిక సమావేశములుగా మార్చకుము. ఆధ్యాత్మిక ప్రభావములు శాశ్వతముగా ఉండునట్లు చూసుకొనుము. తద్వారా దేవదూతలు కూడ మనకు సహకరించు వారగుదురు. మనము ఏచోటనైన ఏదేని కార్యము కొరకు ప్రయత్నించినచో అచట దేవదూతలు ప్రవేశించి తమ ప్రభావంను చూపించుచు మన ప్రయత్నములకు సత్ఫలితాలు చేకూర్చేవి కావలెయును.

ఒక సత్కార్యము తరువాత గతం కన్న అధికంగా విధేయతను చూపించుచు క్షమాపణలు కోరుచు అల్లాహ్ సన్నిదిలో మిక్కిలి సత్కార్యములు ఆచరించుటకు దు:ఆలతో అతని అనుగ్రహమును యాచించువారే స్వచ్ఛమైన విశ్వాసి అని గుర్తుంచుకొనవలెను. తద్వార ఈ పరంపర కొనసాగుతు ఉండును. మరియు ఈ పరంపర యొక్క చివరి ఘట్టముకూడ విజయ ప్రధమగును.

హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయునప్పుడు ఒక కుండ ఉడుకుచున్నట్లు మాకు అనిపించేది అని అనుచరులు తెలిపేవారు. తమ మనసుల సంస్కరణ వైపు దృష్టి సారించుము, ధర్మబద్ధత, పవిత్రతను కల్పించుకొనుము. మనము సత్కార్యములు చేయుచున్నామని భావించకుము. ఎందుకనగా సత్కార్యములను మించి సత్కార్యములు ఆచరించినప్పుడు కూడ అవిధేయత జనించవచ్చును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: నేటి కాలపు ప్రజలు హజ్ చేసివచ్చాక వారి హృదయాలలో గతం కన్న ఎక్కువ అహంకారము, చేడులు ఎందుకు జనించుచున్నాయో అర్థం కావడం లేదు. వారు హజ్ యొక్క భావంను అర్థం చేసుకోక పోవడం వలనే వారిలో ఈ లోపాలు జనించుచున్నాయి. అంతేగాకుండ వీరు ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుటకు కాకుండ కేవలం హాజీలమని పిలిపించు కొనుటకు హజ్ చేయుచున్నారు. కావున వీరు గర్వపడుచున్నారు. ఈ విషయంను తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వినోధ కథను వినిపించిరి.

(తదుపరి సంచికలో)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 31 MAR 2022 Issue No. 13.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

(గత సంచిక తరువాత)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు, జమాఅత్ వివిధ పత్రికల పఠనపు ప్రాముఖ్యత

రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ పత్రిక ద్వారా వారి సందేశము ఆంగ్లేయులకు, ప్రత్యేకంగా ఐరోపా, అమెరికా వాసులకు అందించబడెను. ఈ పత్రిక ఐరోపా, అమెరికా ఇస్లాం కాంతితో ప్రకాశించవలెననే వారి ఆశయము, కోరికను పూర్తిచేసెను. ఈ పత్రిక తెల్లజాతీయులను ఇస్లాంలో చేర్చుటకు కీలక పాత్ర పోషించెను. వారు (అ) ఇస్లాం నిజమైన నాయకులనే సాక్ష్యము అందించెను. ఈ అద్వితీయ పత్రిక వంద సంవత్సరములను విజయవంతంగా పూర్తి చేసినది. శుభకరమైన ఖిలాఫత్ ఐదవ కాలములో ఈ పత్రిక జర్మనీ, స్పెనిష్ భాషలలో ప్రారంభమైనందున దీని ద్వారా విస్తృతంగా ప్రయోజనము కలుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పవిత్ర కాలములోనే తష్‌హీజుల్ అజ్‌హాన్ ప్రారంభించ బడెను. వారే స్వయంగా తష్‌హీజుల్ అజ్‌హాన్ పేరు పెట్టిరి. అనగా ఈ పత్రిక జమాఅత్ సభ్యులలో ప్రత్యేకంగా పిల్లల మెదడ్లను మరింత మంచిగా ప్రకాశించుటకు ఉపయోగపడును. వాస్తవానికి ఈ పత్రిక అహ్మదీ పిల్లల తెలివితేటలను పెంచుటలో గొప్ప పాత్ర పోషించినది. తద్వారా వారు గద్య సాహిత్యములో వ్యాసములు రచించుటలో చాలా అనుభవజ్ఞులైనారు. ఈ పత్రిక అహ్మదీ పిల్లల హృదయములలో ఖలీఫా ప్రేమను గట్టిగా కల్పించుటలో కీలక పాత్ర పోషించెను. వారిని ఖిలాఫత్ అభిమానులుగా మార్చుటలో గొప్ప పాత్ర పోషించెను.

గౌ॥ సభీకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జారీ చేసిన పత్రిక బదర్ వేలాది మంది ఆధ్యాత్మిక దాహమును తీర్చుటకు కారణమయ్యెను. జమాఅత్ సంస్కరణ, ఖిలాఫత్‌తో సంబంధమును దృఢపరచుటలో అద్భుత సాధనమయ్యెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత దేశమంతటా జమాఅత్ సభ్యులను దీని కొనుగోలుదారులుగా మారాలని ప్రత్యేకంగా ఆదేశించారు. హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఈ పత్రిక జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సవరణ, అభివృద్ధి కొరకు జారీ చేయబడెనని బదర్ నిర్వహకులు, పాఠకులు గుర్తుంచుకోవలెను. మన పూర్వీకులు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటు ఎంతో కష్టపడుతు ఎల్లప్పుడు దానిని కొనసాగించుటకు కృషి చేశారు. వారి దుఆలు, పవిత్ర ప్రయత్నముల శుభము వల్లనే ఇప్పటి వరకు అది కొనసాగుతుంది. ఈ విషయము వలన అధికాధికముగా అహ్మదీయులు దీనిని పఠించవలెను, దీనితో ప్రయోజనము పొందవలెను. అల్లాహ్ తఆలా కరుణించి భారత దేశములోని అహ్మదీయులు ప్రత్యేకంగా ప్రపంచములో నివసిస్తున్న మిగతా అహ్మదీయులు సాధారణంగా దీనిని పఠిస్తు దీని వలన కలిగే అనుగ్రహములను పొందుటకు అనుగ్రహించుగాక! ఆమీన్"

(బదర్ పత్రిక 25 డిసంబర్ 2014, ఇష్కె రసూల్ సంచిక టైటల్ పేజి)

గౌ॥ సభికులారా! ఐదవ ఖిలాఫత్ శుభములలో మరొక శుభము ఏమనగా హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ బదర్ పత్రికతో ప్రయోజనమును విశాలము చేస్తూ జమాఅత్ సభ్యుల శిక్షణ, సంస్కరణ ఉద్దేశముతో దీనిని 7 ప్రాంతీయ భాషలలో ముద్రించుటకు అనుమతించారు. అల్లాహ్ తఆలా కృపానుసారము శుభప్రదమైన ఐదవ ఖిలాఫత్ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రారంభించిన ఈ బదర్ పత్రిక ఉర్దుతో పాటు ఏడు ప్రాంతీయ భాషలలో అనగా హిందీ, మలయాళం, తమిళం, తెలుగు, ఒడియా, బంగ్లా, కన్నడ భాషలలో ప్రతి వారం ముద్రించబడుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ చరిత్రాత్మక పత్రికను జమాఅత్ సభ్యులు భారతదేశమంతటా సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ పత్రికలో పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు, ప్రవక్త సల్లం హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఉపదేశములతో పాటు సయ్యద్నా హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ జుమా ఖుత్బాలు, వివిధ దేశములలో హుజూరె అన్వర్ పర్యటనల నివేదికలు, జాతీయ స్థాయి జమాఅత్ పదవిదారులతో జరుగుతున్న సమావేశములలోని ముఖ్యమైన ఉపదేశములు, ప్రధాన సూత్రములు మనకు మార్గదర్శనము చేయుటకు ప్రచురించబడుతాయి. ఇంకా విజ్ఞాన వ్యాసములు, జాతీయ స్థాయి కేంద్ర ప్రకటనలు, వార్తలు, కార్యక్రమాల నివేదికలు సైతం ముద్రించబడుతాయి. ఈ విధంగా ఈ పత్రిక చాలా ప్రాముఖ్యత గలది. సయ్యద్నా హుజూరె అన్వర్ భారత జమాఅత్ శిక్షణ, సంస్కరణ కొరకు ఆమోదించిన నాలుగు రకాల ప్రణాళికను ఆమోదించిరి. ఈ బదర్ పత్రిక ప్రతి ఇంటికి అందుట, దానిని సద్వినియోగం చేసుకొనుట గురించి సూచించబడెను. కావున నేడు ఈ పత్రికతో ప్రతి ఇంటిని అలంకరించవలసిన, దీనిని మనమ పూర్తిగా సద్వినియోగపరచుకోవలసిన అవసరమున్నది. ఐదవ ఖిలాఫత్ శుభములలోని మరొక శుభము ఏమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జారీ చేసిన అల్‌హకమ్ పత్రిక కొన్ని పరిస్థితుల వలన నిలిచిపోయెను. సయ్యద్నా హుజూరె అన్వర్ 23 మార్చి 2018వ తేదీన అల్‌హకమ్ ఆంగ్ల ఎడీషన్ మరొక్కసారి ప్రారంభించిరి.

ఇక్కడ అల్ హకమ్ పత్రిక శాశ్వత కొనుగోలుదారుడైన గౌ॥ షేర్ ముహమ్మద్ గారి ప్రస్తావన హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆధారముగా తెలుపుతున్నాను. వారు అల్ హకమ్‌ను ప్రచారము కొరకు ఎంత గొప్పగా వినియోగించారనగా అనేక మంది అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ఉపదేశించిరి. వారు నిరక్షరాస్యులు అయినందున టాంగా నడిపించేవారు. కాని వారి ద్వారా ఎంత మంది అహ్మదీయులైనారనగా ఎందరో ముబల్లిఘ్‌లు వారి కంటే వెనుకబడి వున్నారు. వారు టాంగాలో కూర్చున్న వారిలో ఒకరికి అల్‌హకమ్ ఇచ్చి దానిని చదివి వినిపించాలని వేడుకునేవారు. మధ్య మధ్యలో స్వయంగా ప్రశ్నలు కూడ అడిగేవారు. టాంగా దిగిన వెంటనే నా బైఅత్ ఉత్తరము కూడ వ్రాయించండని కొందరు అనేవారు. మరికొందరు పత్రిక ప్రతిని తమ వెంట తీసుకొని వెళ్లిపోయేవారు. తర్వాత స్వయంగా పరిశోధించి అహ్మదీలయ్యేవారు. హుజూర్ ఇట్లనిరి. వారు నాతో భేటి అయినప్పుడు అప్పటి వరకే వారి ద్వారా 15,20 మంది అహ్మదీయులై వుండిరి. తర్వాత కూడ వారు 15, 20 సం॥లు జీవించి వుండిరి. ఆ కాలములో కూడ వారి ద్వారా చాలా మంది అహ్మదీయులైనారు. అనంతరం వారి ద్వారా అహ్మదియ్యత్ మరింత ముందుకెళ్ళినది.

(ఖుత్బాతె మహ్‌మూద్ పుట 122 సం॥ 1646)

గౌ॥ సభికులారా! కావున మనము కూడ స్వయంగా జమాఅత్ పత్రికలను లోతుగా, అభిమానముతో పఠించినచో మన విద్య, విశ్వాసము, నమ్మకము పెరగడంతో పాటు ఇతరులను కూడ మనము ఆ కాంతితో ప్రకాశించేటట్లు చేయవచ్చును.

ఇప్పుడు ఈ తోటలో మాత్రమే సుఖ శాంతులు గలవు.
ఇంకా గుడువు వుంది అరణ్యములో తిరుగుతున్న ప్రజలారా! రండి.

చివరగా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆధ్యాత్మిక నిధుల గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఒక పంక్తిని చదివి నా ప్రసంగమును ముగించెదను. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఇది నడుస్తున్న చెలిమ. దీని నుండి త్రాగిన వాడే శాశ్వత జీవితము పొందును. మన యజమాని, నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి **యుఫీజుల్ మాల హత్తా యుఖ్‌బిలుహూ అహదున్** (ఇబ్నె మాజ) ప్రకారము ఈ మహ్దియే జ్ఞాన, విజ్ఞాన నిధులను పంచి పెట్టారు. వాటిని పొందినవాడు ఎన్నడు బీదరికము, లేమితనముతో బాధపడడు. ఈ ఆధ్యాత్మిక నిధుల వల్లనే దేవుడు అనే విలువైన నిధి గురించి సమాచారము లభిస్తుంది. అతని నిజమైన జ్ఞానము కలుగుతుంది. అన్ని రకాల విద్యా, ప్రవర్తనల, ఆధ్యాత్మిక, శారీరక స్వస్థత, ప్రగతికి ఈ రచనలే మెట్లు. ఈ నిధికి విముఖులైన వాడు ధార్మిక. ప్రాపంచిక ఇరు లోకాలలో సర్వము కోల్పోవును. తద్వారా దేవుని ఆస్థానములో అహంకారిగా పరిగణించబడును......ఈ ఇమామ్ మహ్దీని, ముహమ్మదీయ మసీహ్‌ని విశ్వసించు అనుగ్రహం లభించడం, ఈ ఆధ్యాత్మిక నిధులకు వారసులుగా కావడం మన అదృష్టము. కావున మనము ఈ పవిత్ర రచనలను పఠించవలెను. తద్వారా మన హృదయములు, మన మనలు, మన తెలివి తేటలు ఈ జ్యోతితో కాంతివంతమగును. వీటి సమక్షములో దజ్జాల్ అంధకారములన్నియు మటుమాయమైపోవును. ఈ శుభప్రద రచనల ద్వారా మన భావితరాలను చక్కదిద్దువారమగుదుము గాక! తమ హృదయములలో, తమ గృహములలో, తమ సమాజములో సుఖ శాంతుల దీపములను వెలిగించు వారమగుదుము గాక! అల్లాహ్, అతని ప్రవక్త ప్రేమ ఇదే విధంగా మన హృదయములలో మెరుస్తుండును గాక! తద్వార ప్రపంచమంతటా మానవజాతి ప్రేమ, సానుభూతి దీపములను వెలిగించు వారమగుదుము గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్."

(సందేశము సయ్యద్నా హుజూరె అన్వర్ రూహాని ఖజాయిన్ కంప్యూటరైజ్డ్ ఎడీషన్ దివి:10-8-2008)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz